జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
గురువారం 13,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10

## వైభవంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణం

-ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
-స్వామి వారి ప్రశస్త్యాన్ని రాష్ట్రమంతా విస్తరణ కు కృషి
-ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు నా భాద్యత


2లో..

## గురుకులాల్లో వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి, 12(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ గురుకులాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన భోజనం ,పరిశుభ్రత ఉండేలా గురుకులాల అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు . బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ గురుకులాలు , కస్తూరిబా విద్యాలయాల్లో ఫుడ్ సేఫ్టీ ,వసతుల కల్పన ,అభివృద్ధి పనులపై వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు . సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 110 గురుకులాలు ఉన్నాయని భోజనం, ఇతర వసతుల ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్ ను వివరాలను అడిగి తెలుసుకుంటూ గురుకులాల్లో తాగునీరు, టాయిలెట్స్, స్టోర్స్, కాంపౌండ్ వాల్స్, మౌలిక వసతుల గురించి ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అదేవిధంగా గురుకులాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని అన్నారు . భోజనం మె ను ప్రకారంగా నాణ్యతగా ఉండేలా బియ్యం, పాలు, కూరగాయలు ,ఇతర సరుకులపై పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా గురుకులాల్లో ఏమైనా రిపేర్లు ఉంటే త్వరగా పూర్తిచేయాలని ,మిషన్ భగీరథ ద్వారా గురుకులాలకు నీటి సరఫరా సవ్యంగా జరగాలని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించి చర్యలు చేపట్టాలని అన్నారు. గురుకులాల్లో భోజనంతోపాటు పరిశుభ్రత ,టాయిలెట్స్ నిర్వహణ బాగుండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డి ఈ ఓ వాసంతి,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య ,పౌరసరఫరాల కార్పొరేషన్ మేనేజర్ మహేందర్ ,జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీలత ,వివిధ గురుకురాల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం

-సభకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా అధికారులు చూడాలని సూచన
-అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్త్ నిర్వహించాలి



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి, 12(ప్రజాజ్యోతి):** ఈ నెల 16న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై పాలకుర్తి రోడ్ శివునిపల్లి లోను సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్లు, డీసీపీ లతో కలిసి బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభా ఏర్పాట్ల పై అదకారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రధాన సభా వేదిక ఎక్కడ ఉండాలి, హెలిప్యాడ్ ఎక్కడ ఏర్పాటు చేయాలి, శంకుస్థాపనలకు సంబందించిన శిలాఫలకాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి, మహిళా సంఘాలకు అందించనున్న ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఉంచాలి, సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సీటింగ్ ఏర్పాటు ఎలా చేయాలి, వివిఐపీ, మీడియా గ్యాలరీ ఏర్పాటు, వివిఐపీ పార్కింగ్ ఎక్కడ ఉండాలి, హెలి ప్యాడ్ నుండి సీఎం కాన్వాయి ఏ రూట్ లో రావాలి అనే అంశాలపై అధికారులతో కులాంకుశంగా చర్చించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభకు వచ్చేందుకు ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారని 50వేల పైచిలుకు ప్రజలు సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. త్రాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటి వాటిని అందరికి అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, అలాగే ఎక్కడా కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. 15వ తేదీ సాయంత్రం వరకు సభ ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, వివిధ శాఖల ఎస్ఈలు, డీఈలు, జిల్లా అధికారులు, ఏసీపీలు, సిఐలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



2లో..

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలి

-మండలస్థాయి అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి -జిల్లా కలెక్టర్ టీ.ఎస్.దివాకర

**వాజేడు, మార్చి, 12(ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, గ్రామాలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్. దివాకర అన్నారు. వాజేడు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు జీ. మహేందర్, సంపత్ రావులతో ..

# వైభవంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణం



స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి,మార్చి, 12(ప్రజాజ్యోతి): చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవానికి బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి పూర్ణ కుంభంతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి వారి కల్యాణ వేడుకను వీక్షించారు. ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి ప్రశస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఈవో లక్ష్మి ప్రసన్న, మండల ప్రజా ప్రతినిధులు గడ్డ మీది సురేష్, జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, లింగా రెడ్డి, నాయకులు, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

**- ట్రైనీ ఐపీఎస్ మనన్ బట్**



దామెర, మార్చి, 12(ప్రజాజ్యోతి): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హనుమకొండ జిల్లా దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో బుధవారం కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలను నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులు ఇంటింటికి తిరిగి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో రూపాయలు 17,600/- విలువచేసే అక్రమ మద్యం తో పాటు ఎటువంటి వాహన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ మనన్ బట్ మాట్లాడుతూ.. గ్రామాల్లో యువత పెడదారిన పడుతుందని భవిష్యత్తు అంతా యువతపైనే ఆధారపడి ఉందన్నారు. మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాలు మద్యానికి బానిస కాకుండా ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని వాటిపైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామంటే చెప్పి ఏటీఎం కార్డుల పిన్ నెంబర్లు అడిగితే చెప్పవద్దని బ్యాంకు వాళ్ళు ఎప్పుడు కూడా ఫోన్ చేసి వివరాలు అడగరన్నారు. ఫోన్లో వచ్చే లింకులను ఓపెన్ చేయడం ద్వారా డబ్బులు పోగొట్టుకునే అవకాశం ఉందని ఎటువంటి లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. రహదారి నిబంధనలో ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ట్రాలీ ఆటోలలో సరుకుల రవాణాకు మాత్రమే అనుమతులు ఉన్నాయని కూలీలు అందులో ప్రయాణించవద్దని సూచించారు. వాహనదారులందరూ వాహన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లో విధిగా కలిగి ఉండాలన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ను ధరించాలన్నారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని గ్రామంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్య తలెత్తిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ గాని లేదా డయల్ 100 100కు గాని ఫోన్ చేసి తెలపాలని సూచించారు. తనిఖీలలో పరకాల ఏసీపీ శ్రీ సతీష్ బాబు, పరకాల రూరల్ సిఐ శ్రీ రంజిత్ రావు, పరకాల సీఐ క్రాంతి కుమార్, ఆత్మకూరు సిఐ సంతోష్, దామెర ఎస్సై అశోక్, శాయంపేట ఎస్సై పరమేశ్వర్, ఎస్సై శివ కృష్ణ ప్రొబేషనరీ ఎస్ఐలు సుమారుగా 70 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలి



వాజేడు, మార్చి, 12(ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వాజేడు మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, గ్రామాలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర అన్నారు. వాజేడు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు జి.మహేందర్, సంపత్ రావులతో కలిసి బుధవారం మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన అర్హులను గుర్తించి అందజేయడానికి చొరువ చూపాలని, మండల ఎంపీడీఓ, ఎంపీఓ లు కీలక పాత్ర పోషించాలని అన్నారు. వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా స్థానికంగా ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని, అవసరమైన పక్షంలో వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకొని మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను ఇప్పటికే సేకరించడం జరిగిందని, నష్టపోయిన రైతులకు ఆయా విత్తన కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. నష్టపోయిన రైతుల వివరాలను మండల వ్యవసాయ కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయంలో సూచిక బోర్డుపై పేర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నష్టపోయిన రైతు పేరు లేని పక్షంలో గురువారం లోగా పేరు నమోదు చేయించుకోవాలని అన్నారు. మండలంలో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆయా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు ములుగు డిసిఓ సర్దార్ సింగ్, ములుగు డిఎం%డ%హెచ్ఓ గోపాల్ రావు, వాజేడు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత్, డిటి సత్యనారాయణ, ఆర్ఐ కుమారస్వామి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామస్వామి నాయక్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

**-తేజావత్ వాసు నాయక్ లంబాడి హక్కుల పోరాటసమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్**

**-గిరిజన బిడ్డ రామస్వామికిచెందిన భూమిని తక్షణమేఅప్పగించాలి**

**-దాడికి పాల్పడిన ఓర్సు తిరుపతి పెండం.రామానందం పంబి. వంశీకృష్ణ వారి అనుచరులపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుపెట్టి తక్షణమే అరెస్టు చేయాలి.**



నర్సంపేట,మార్చి, 12(ప్రజాజ్యోతి): గిరిజన కుటుంబానికి చెందిన గుగులోతు రామస్వామి నాయక్ 2019లో మాదన్నపేట రోడ్డులోని సర్వేనంబర్.. 111/1/91,111/1/2లోని మూడెకరాల 30 గుంటల భూమిని అనసూయ దేవి వద్ద కొనుగోలు చేయడం జరిగింది. ఈ భూమి ప్రొహిబిటెడ్ జాబితాలో ఉండడంతో రిజిస్ట్రేషన్ కాలేదు చేసుకోలేదు ఇట్టి భూమిపై కన్ను వేసిన నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు ఓర్సు తిరుపతి, పెండంరామానందం,పంబి. వంశీకృష్ణ,అధికార అహంకారంతో పోలీసులను అడ్డుపెట్టుకొని గిరిజనుడైన గుగులోతు రామస్వామి నాయక్ ను భయభ్రాంతులకు గురిచేసి పోలీసుల ద్వారా బెదిరించి భూమిని వదులుకోవాలి లేకపోతే నీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారుగా 15 నెలలు కావస్తున్నది ఇంతలోనే కార్యకర్తలు రెచ్చిపోయి గిరిజనుల భూమిపై కన్నువేసి అన్యాయంగా అక్రమంగా బలవంతంగా గుంజుకొని కబ్జా చేశారు. గుంజుకోవడమే కాకుండా వారిపై అనేక రకాల సెక్షన్ లో వచ్చే విధంగా కేసులు పెట్టి జైలుకు పంపించే కార్యక్రమం తీసుకున్నారు ఇట్టి విషయంపై సదరు రామస్వామి నాయక్ గిరిజన బిడ్డ హైకోర్టును సంప్రదించడం జరిగింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కోర్టు ఉత్తర్వులను తుంగలో తొక్కుతూ నర్సంపేట కాంగ్రెస్ నాయకులు రాజ్యమేలుతున్నారు. నిన్న మాదన్నపేట రోడ్డులోని రామస్వామి నాయక్ కు ఉండబడిన భూమిపై కొంతమంది కలిసి ఒక మూటగా ఏర్పడి భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే నా భూమిలో మీరు ఎట్లా అక్రమ నిర్మాణాలు చేపడతారు అని ప్రశ్నించి నందుకు ముక్కుమూడిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి అనుచరులు గిరిజన కుటుంబం పై రాళ్ల వర్షం కురిపించారు భయభ్రాంతులకు గురి చేశారు ఈ దాడిలో అనేకమంది గిరిజన బిడ్డలు గాయపడ్డారు హాస్పటల్ పాలయ్యారు అంటే ఈ కాంగ్రెస్ ప్రజా పాలనలో గిరిజనులకు ఉండబడిన భూమిలో అక్రమనదారుడు చొరబడి ఏ రకంగా నువ్వు గుంజుకుంటూ అని ప్రశ్నించినందుకు దాడుల ఇదేనా ప్రజా పాలన. రామస్వామి నాయక్ మరియు వారి కుటుంబ సభ్యులపై రాళ్లతో దాడికి పాల్పడినటువంటి వారి అందర్నీ గుర్తించి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రస్ సిటీ కేసు నమోదు చేయాలని అలాగే హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. స్థానిక పోలీసులు తక్షణమే ఈ సమస్యపై స్పందించి దాడికి పాల్పడినటువంటి వారిని గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. రేవంత్ రెడ్డి గారు మీ కొడంగల్ లో లగచర్లలో గిరిజనులుఏ రకంగా తిరగబడ్డారు మీకు తెలుసు. నర్సంపేటలో మరో లగచర్ల ఘటన జరగకుండా చూడాలనితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుతున్నాము. గిరిజనులు అంటే మీకు అంత చులకన గిరిజనుల ఓటు పవర్ తోటే మీరు ఈరోజు పవర్ లో ఉన్నారు ఆ విషయాన్ని మర్చిపోకండి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేటలో గిరిజన కుటుంబానికి చెందిన భూమిపై జిల్లా కలెక్టర్ తో సమగ్ర విచారణ జరిపించి గిరిజన భూమి గిరిజనునికి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం... కొనుక్కున్నటువంటి భూమిని బలవంతంగా కాగితాలు తారుమారు చేసి భయభ్రాంతులకు గురి చేసి గుంజుకొని అందులో ఏకంగా వెంచర్ గా మార్చి ప్లాట్లు వేసి గృహ నిర్మాణాలు చేస్తున్నారు దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి నాయకులు ఎవరైనా కావచ్చు అదే భూమి కావాలని ఏముస్నది. డబ్బులు పెట్టి వేరే కాడ కొనుక్కోండి అది గిరిజనుల భూమి కావాలా అంటే కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు మంచిది కాదు ఇది పార్టీకి ప్రభుత్వానికి ప్రజాపాలనకు చెంపపెట్టు లాంటిది అని మేము భావించవలసి ఉంటుంది. ఈ కార్యక్రమంలో బాదావత్ సోమ నాయక్ ఎక్స్ ఎంపిటిసి భూక్యా రెడ్డి నాయక్ భూక్యా సుధాకర్ నాయక్ ఓకే రెడ్డి బాదావత్ రమేష్ నాయక్ ముఖ్య బాలు నాయక్ ఫుల్ సింగ్ నాయక్ భాను ధీరు నాయక్ భూక్య మోహన్ రాము నాయక్ వెంకన్న నాయక్ నాయక్ హేమ్లా నాయక్ భీమ్లా నాయక్ సోములా నాయక్ వీరన్న నాయక్ దేవేందర్ నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రబెల్లి ఉషమ్మ, దయన్న దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**రాయపర్తి, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యాలయం లో మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు – ఉషామ్మ ఆదర్శ దంపతులకు పెళ్లిరోజు శుభ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేసిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు బందెల బాలరాజు, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, ఆనంతుల కృష్ణ రెడ్డి, గబ్బేట యాకయ్య, యాదగిరి రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, యూత్ నాయకులు చందు సతీష్, సాంబ శివ, ఐత రవి, ఉబ్బని కిషోర్, పిరని రాజు, పిరని రవీందర్, కృష్ణ కాంత్, పాల్గొన్నారు. 14

## బోలెరో.. బైక్ ఢీ...

**-ఇద్దరికి తీవ్రగాయాలు**



**మరిపెడ,మార్చి, 12(ప్రజాజ్యోతి):**
బోలెరో బైక్ ఢీ కున్న సంఘటనలో ఇద్దరికి తీవ్రయగాలయ్యాయి. ఈ సంఘటన మరిపెడ మండల కేంద్రంలోని మధ్య పెట్రోల్ బంక్ (శ్రీరామ సర్వీస్ సెంటర్) వద్ద వరంగల్-ఖమ్మం హైవేపై బుధవారం చోటు చేసుకుంది. స్థానికు ల కథనం ప్రకారం.. వరంగల్ కు చెందిన నరేం దర్, కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు బైక్పై మరిపెడ మండల కేంద్రంలోని మధ్య పెట్రోల్ బంక్ లోకి క్రాస్ అవుతున్నారు. ఈ క్రమంలో ఓ బోలెరో వాహనం హై స్పీడ్తో వరంగల్ నుంచి ఖమ్మం వైపుగా వెలుతు క్రాస్ అవుతున్న బైక్ను అదే స్పీడ్ ఢీకుంది. బైక్ పై ప్రయాణిస్తున్న నరేందర్ కుమార్ ఇద్దరికి తీవ్రగాలైయ్యాయి. మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. 15

## బాధిత కుటుంబానికి ఎల్వోసీ చెక్కును అందించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**చిట్యాల మార్చి, 12(ప్రజాజ్యోతి):**
మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గోపగాని వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రి, సెక్రటేరియట్ అధికారులతో మాట్లాడారు. గంటల వ్యవధిలోనే ప్రభుత్వం నుండి రూ. ఒక లక్ష 30 వేల విలువైన చెక్కును మంజూరు చేపించి, బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం సాయంత్రం సెక్రటేరియట్ లో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన వైద్య సాయం అందించేందుకు ఎల్వోసీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందని అన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్




**మహాముత్తారం,మార్చి, 12(ప్రజాజ్యోతి):**
గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం నలంద జిల్లాలోని గౌరీ గ్రామానికి గణేష్ ఠాకూర్ (49) నాయి బ్రాహ్మణి కులానికి చెందిన వ్యక్తి. గత మూడు సంవత్సరాల నుండి ఘన్పూర్ మండలం చెల్పూరు గ్రామం లో రైస్ మిల్ నందు గుమాస్తాగా పనిచేస్తూ చేస్తున్నాడు. గుమాస్తాగా పని చేస్తే వచ్చే జీతం డబ్బులు సరిపోక అధిక మొత్తంలో డబ్బు సంపాదించిన ఆశతో విశాఖపట్నం మారుమూల ప్రాంతాల నుండి తక్కువ రేటుకు గంజాయి కొనుగోలు చేసి ముత్తారం మండలం పరిసర గ్రామాలలో దానిని ఎక్కువ ధరకు అమ్ముకొనుటకు వస్తున్నడనే ముందస్తు సమాచారంతో అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తన సిబ్బందితో కలిసి యామాన్ పల్లి గ్రామ శివారులో గల చెరువు వద్ద పట్టుకొని అతని వద్ద నుండి 12 కిలోల 765 గ్రాముల గంజాయిని సీజ్ చేసి అతనిపైన ఎండిపీస్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని పోలీసులు వెల్లడిం చారు. ఇతనిపై ఇంతకుముందు ఘన్పూర్ పోలీస్ స్టేషన్లో గంజాయి విక్రయిస్తూ పట్టుబడగా కేసు నమోదు చేసి జైలుకు పంపగా బెయిలు పై ఇటీవలే బయటికి వచ్చి మరల అదేవిధంగా గంజాయి రవాణా చేయగా పట్టుబడ్డాడు. ఈవిధంగా ఎవరైనా గంజాయిని సరఫరా చేసిన కలిగి ఉన్న వాడుతున్న వారి పైన కఠిన తరంగా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈసమావేశంలో కాటారం సిఐ నాగార్జున రావు సిసిఎస్ ఎస్ఐ భాస్కర రావు అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ నీటిని ఎలాంటి అనుమతులు లేకుండా మళ్లించకూడదు

**-తాసిల్దార్ శ్రీనివాస్**



**రాయపర్తి,మార్చి, 12(ప్రజాజ్యోతి):**
రైతులు తమ సొంత అవసరాల కోసం ఎస్సారెస్పీ నీటిని అధికారుల అనుమతి లేకుండా మళ్ళించకూడదని ఒకవేళ అనుమతి లేకుండా తీసుకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాయపర్తి రైతు వేదిక నందు జిల్లా కలెక్టర్ వరంగల్ ఆదేశాల మేరకు గట్టికల్ పానిష్ తండ, జై రామ్ తండా , ఊకల్ గ్రామ రైతులతో బుధవారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు స్వంత పనుల నిమిత్తం ఎస్సారెస్పీ నీటిని ఎటువంటి అనుమతులు లేకుండా మళ్లించడం చేయకూడదు,నీటి పైపులను పగల కొట్టి నీటిని వారి యొక్క పంట పొలాలకు మళ్లించుకోవడం చేయకూడదు ఇలాంటి పనులు ఎవరైనా చేసినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు చేపట్టడం జరుగుతుంది అసి రైతులకు సూచించడం జరిగింది.. అలాగే గ్రామ రైతులు కూడా వారి యొక్క సాగునీటి సమస్య గురించి కూడా ఈ సమన్వయ కమిటీలో అధికారులకు తెలియడం జరిగింది. వారి యొక్కసాగునీటి పగలగొట్టి సొంత పనుల కోసం మళ్ళించుకుంటున్నారు సార్ అటువంటి వాటిని దయచేసి అరికట్టాలి అలాగే కట్టను కూడా గుర్తు తెలి యకుండా తెంపేసి దాని ద్వారా నీటిని మళ్ళించు కోవడం జరుగుతుందనేసి చెప్పారు దాని వల్ల మిగతా రైతులకు పంట భూములకు సాగునీరు అనేది అందడం లేదు అనేసి విజ్ఞప్తి చేసనారు అలాగే కాలువ లైనింగ్ రిపేర్ గనుక చేసినట్లయితే కట్ట బ్రేక్డౌన్ చేయకుండా ఉంటుంది అనేసి తెలియడం జరిగింది.. అదేవిధంగా పైపు లీకేజీని కూడా రిపేరు చేయాలి కాలవకు లైనింగ్ అనేది చేపించాలి అనేసి అధికారులు కోరడం జరిగింది.. అదేవిధంగా గ్రామస్తులు వారి యొక్క వ్యవసాయ పనులను నిమిత్తం పొలాలకు పోవాలంటే కాలవ మీద బ్రిడ్జి అనేది కట్టించగలరు అనేసి విజ్ఞప్తి చేయడం జరిగింది. 11

## నూకల శ్రీనివాస్ రెడ్డికి ప్రభుత్వ విప్, ఎంపీ నివాళి

**-కుటుంబ సభ్యుల పరామర్శ,శ్రీ రంగారెడ్డిని ఓదార్చిన ఎమ్మెల్యే రాం చంద్రునాయక్, ఎంపీ బలరాం నాయక్**



**మరిపెడ,మార్చి, 12 (ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి కి పితృవియోగం కలిగింది. నూకల శ్రీ రంగారెడ్డి తండ్రి నూకల శ్రీనివాసరెడ్డి(84) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు లోని వారి స్వగృహంలో మంగళవారం పరమ పదించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ బుధవారం హైదరాబాదులో శ్రీనివాస్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంత రం నూకల శ్రీ రంగారెడ్డిని పరామ ర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి,జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,మండల నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి, పెండ్లి శ్రీనివాసరెడ్డి,రామ సహాయం రఘునందన్ రెడ్డి తదితరులున్నారు. 17

## త్రాగునీరు,విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

**-టీఏజీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి**

**వాజేడు, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
వాజేడు మండలకేంద్ర సమీపంలో గల మండపాక గ్రామ సరిహద్దులో గల ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న గుడిసె వాసులకి త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండలానికి వచ్చిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కి బుధవారం వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరంన్నర కాలం నుండి గుడిసె వాసులు త్రాగునీరు, కరెంట్ సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు, చెలిమ నీరే ఆధారంగా వాళ్ళు బ్రతుకుతున్నారని, వేసవి కాలం రావటంతో ఎండలు ఎక్కువై చెలిమ నీరు కూడా దొరకక తీవ్రమైన ఇబ్బందులకు గురౌతున్నారని, వెంటనే త్రాగు నీరు, విద్యుత్ సమస్యలు పరిష్కారించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జెజ్జరి దామోదర్ కోరారు. సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను పంపించి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కుర్సం ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యురాలు శాంత కుమారి, పూనెం కృష్ణబాబు, తదితరులు పాల్గొన్నారు. 16



# "బేటి బచావో,బేటి పడావో" పై అవగాహన కార్యక్రమం




**మరిపెడ,మార్చి, 12(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,మహిళా సాధికారత కేంద్రం,మహబూబాబాద్ వారు మరిపెడ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున బేటి బచావో, బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ బాలికలు విద్యను అభ్యసించడం ద్వారా వారి కుటుంబాన్ని,సమాజాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాల్సినటువంటితెలివితేటలు పెంపొందించుకుంటారని అన్నారు."బాలికలను బతకనిద్దాం, బాలికలను చదవనిద్దాం" అని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసి, ప్రసంగించిన వారి యొక్క సలహాలు సూచనలు పాటించి తగిన రక్షణ పొందాలని కోరారు.కార్యక్రమంలో విశిష్ట అతిథి ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ మహేశ్వరి, జెండర్ స్పెషలిస్టు అరుణ,సౌజన్య, ఫైనాన్స్ లెటరసి స్పెషలిస్ట్ సంధ్యా రాణి లు బి.బి.బి.పి.ప్రాముఖ్యత, డి.హెచ్.ఈ.డబ్ల్యూ. ప్రాముఖ్యత, బాల్య వివాహ ముక్తు భారత్, లింగ సమానత్వం,మానవ అక్రమ రవాణా, సైబర్ క్రైమ్,పోక్సో యాక్ట్ మొదలగు విషయాల పైన అవగాహన కల్పించారు. ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్లు181, 100,1098,1930,14567 లకు కాల్ చేసి తెలియజేయాలన్నారు. ఈ నంబర్లు రోజులో 24 గంటలు అందుబాటులో ఉంటాయని ,ఫిర్యాదు చేసిన గంటలో సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీశైలం,నెహ్రూ, స్వప్న, శౌరి, ప్రసాదరావు,జహేదా,అనిత, రాజకుమారి,సుధా,భువనేశ్వరి,శంకర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమ్మాలలో మీసం మేలెసిన.."కొండా మురళీ"

**-సంగెం గీసుగొండ ప్రజలకు అండగా ఉంటా..**
**-ఇన్ని రోజులు ఒక్కేత్తు..ఇప్పుడు ఒక్కేత్తు**
**-నా మీద మీసం మేలెసిన వ్యక్తి ఎక్కడున్నాడు..**
**నిను మాత్రం మీ గుండెల్లో ఉన్నా..!**



**సంగెం,గీసుగొండ,మార్చి, 12(ప్రజాజ్యోతి):** కొండా మురళి కార్యకర్తలను పరకాల నియోజకవర్గంలో ఇబ్బంది పెడితే సహించేది లేదని,సంగెం గీసుగొండ మండలంలో కొంతమంది అధికారులు నా అభిమానులను కార్యకర్తలను బెదిరిస్తున్నారని నా దృష్టికి వచ్చింది. తస్మాత్ జాగ్రత్త అని మాజీ ఎమ్మెల్సి కొండా మురళి అన్నారు. బుధవారం రోజున పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ..కొమ్మాల జాతరకు ప్రభబండి సిద్ధం చేయాలని, హోలీ రోజు జరిగే కొమ్మాల జాతరకు నిను వస్తున్న మీరు కూడా రండి అని పిలుపునిచ్చారు. హోలీ రోజు సాయంత్రం నుండి తెల్లవారుజామున వరకు కొమ్మాల జాతరలోనే ఉంటానని అన్నారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడొద్దని అండగా ఉంటానని కార్యకర్తలకు భరోసానిచ్చారు

**పరకాల నియోజకవర్గంలో కొండా వర్సెస్ రేవూరి:** గీసగొండ కాంగ్రెస్‌లో నెలకొన్న రాజకీయ ఆధిపత్య పోరు గత కొద్దిరోజులుగా తారా స్థాయికి చేరుకుంది. కొండా మురళీ– రేవూరి ప్రకాశ్‌రెడ్డి వర్గాలుగా క్యాడర్ విడిపోయింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పరకాల ఎమ్మెల్యే వర్గీయులు కొండా వర్గీయులను ఇటీవల రేవూరి పక్కన పెట్టడం,మండల అధ్యక్షుల చేత సస్పెన్షన్ వేటు వేయడం వంటివి చేశారు. అదే సమయంలో ఎమ్మెల్యే రేవూరికి వ్యతిరేకంగా కొండా వర్గీయులు తమ స్వరాన్ని వినిపిస్తూ వస్తున్నారు .దీంతో అధికార పార్టీలోనే రెండు వర్గాల నుంచి ధిక్కార స్వరాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి కొమ్మాల జాతరకు రావాల్సిందిగా కొండా మురళిని గీసుగొండ కాంగ్రెస్‌లోని కొంతమంది లీడర్లు,నియోజక వర్గంలోని కొంతమంది కొండా అనుచరులు ఆహ్వానించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అనుచరుల ఆహ్వానంతో ఈసారి కొమ్మాల జాతరకు ప్రభబండ్లతో తరలివెళ్లాలని ఆయన నిర్ణయించుకున్నారు .ఇందులో భాగంగానే బుధవారం మధ్యాహ్నం కొండా మురళి తన అనుచరులు, అభిమానులతో వేలాది మందితో ర్యాలీగా అక్కడికి చేరుకోవడం గమనార్హం. ఈ పరిణామంతో ముఖ్యంగా గీసుగొండ మండలంలో హై వోల్టేజీ పాలిటిక్స్‌కు తెరలేపింది. కొండా పేరుతో ప్రభబండ్లను కట్టేందుకు ఆయన అభిమానులు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. కొండా మురళి అనుచరుడిగా పేరున్న వీరగోని రాజ్‌కుమార్ ఓ కాంగ్రెస్ నేత నుంచి పాత ప్రభబండిని ఇటీవల కొనుగోలు చేయడం కూడా ఆయన సస్పెన్షన్‌కు ప్రధాన కారణంగా తెలుస్తోంది. తాజా పరిణామాలతో కొమ్మాల జాతరలో హోలీ రోజున హై టెన్షన్ క్రియేట్ కానుందన్నది స్పష్టమవుతోంది. కొమ్మాలలో కొండా వర్సెస్ రేవూరిగా ఉండబోతోందన్న చర్చ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోపాల నవీన్ రాజు,రడం భరత్ కుమార్,అల్లం బాలకిషోర్ రెడ్డి,వీరగొని రాజు కుమార్,అల్లం మార్రెడ్డి,డోలె చిన్ని–రాధ,నాయకులు బోనాల అశోక్,దౌడ్ సునీల్,బొల్లం శివ,దౌడ్ బాబు,కడిదెలా కట్టస్వామీ,మందాటి లక్ష్మారెడ్డి, రామరావు,శ్రీనివాస్ యాదవ్,చెవ్వ మొగిలి, మెట్టుపల్లి ఏలీయా,శంకర్ నాయక్,దబ్బేట సారంగం,ముప్పు నాగేష్,బొమ్మల స్వామీ,ఎల్లయ్య, యువ నాయకులు రేవంత్ రాథోడ్,బోడ హరి, ఉడుత అనిల్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ అభిమానులు తదితరులు పాల్గొన్నారు161

# దశదినకర్మలో పాల్గొన్న బిజెపి నాయకులు



**వరంగల్ సిటీ, మార్చి, 12(ప్రజాజ్యోతి):** వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు సతీమణి మరియు బిజెపి సీనియర్ నాయకులు వన్నాల వెంకటరమణ తల్లి వన్నాల విజయలక్ష్మి దశదినకర్మ కార్యక్రమంలో బుధవారం వరంగల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వన్నాల విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. నగరంలోని డి కన్వెన్షన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరురీ రమేష్, మరియు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కాలనీ కర్నే రవీందర్, కరీమాబాద్ మండల అధ్యక్షుడు బోరిగం నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుతోట రాజు, 41 డివిజన్ అధ్యక్షుడు కర్నె వాసుదేవపాల్గొన్నారు. 33

# సాగునీటి సమస్యకు బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి నిర్లక్ష్యంతోనే చెక్ డ్యాములు ధ్వంసం**
**పాలకుర్తి ఎమ్మెల్యేపై బిఆర్ఎస్ నాయకులే దుష్ప్రచారాలు చేయించారు**



**తొర్రూరు, మార్చి 12 ( ప్రజా జ్యోతి ):** సాగునీటి సమస్యలు తలెత్తి మా పొలాలు ఎండిపోవడానికి గత ప్రభుత్వవైఫల్యమే కారణమని తొర్రూరు మండలం సోమవరపుకుంట తండాకు చెందిన రైతులు వాపోయారు. అన్నారు. బుధవారం సోమర్ పుట తండా రైతులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంట్రాక్టర్ల దగ్గర డబ్బులు తీసుకొని చెక్ డాములు నాణ్యత లోపంగా నిర్మించారని,ఆ చెక్ డ్యాములు నాణ్యత లేకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయాయని వాపోయారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సాగునీరు అందేలా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. 5

# రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**రఘునాథపల్లి,మార్చి, 12(ప్రజాజ్యోతి):** రైతులకు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న ఆరోపించారు. మండలంలోని కోడూరు గ్రామంలో బుధవారం దామెర అబ్బయ్య అధ్యక్షతన సిపిఐ మహాసభ జరుగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పాల్గొని మాట్లాడుతూ. కోడూరు గ్రామంలో సిసి రోడ్లు, మురికి కాలువలు,వాటర్ ట్యాంక్ శిదిలావస్థకు చేరడమే కాకుండా, కరెంటు సరిగ్గా లేక గ్రామంలో తాగునీరు సరిగ్గా రాక ప్రజలు ఇబ్బందులు పడుతూన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన పట్ల అధికారులు దృష్టి సారించాలని అయన కోరారు. గ్రామంలోని రైతులకు రైతుబంధు పూర్తిగా అమలు జరుగలేదన్నారు. రైతులు రైతుబంధు కొరకు వ్యవసాయ అధికారుల చుట్టూ,బ్యాంక్ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో,రైతులు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక రైతులు ఇబ్బందులకు గురవు తున్నారని అయన అన్నారు. వెంటనే దీనిపై అధికారులు స్పందించి రైతుల సమస్యను పరిష్కారించాలన్నారు. కోడూరు గ్రామంలో సిపిఐ పార్టీ నూతన కమిటీ వేయడం జరిగింది. సిపిఐ గ్రామ కార్యద ర్శిగా దామెర రాంచందర్,సహా య కార్యదర్శిగా జూకంటి రాంచం దర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి,పార్టీ నాయకులు గౌరిగి సోమయ్య, మణికంఠ సోమయ్య, చిట్యాల రామచందర్,దాసరి కరుణాకర్,దాసరి రమేష్, కల్లపల్లి యాదగిరి, జూకంటి అంజయ్య, లచ్చుమ్మ,ఎల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు. 12

# చిన్నారిని ఆశీర్వదించిన కోటగిరి సతీష్‌గౌడ్



**టేకుమట్ల మార్చి, 12(ప్రజాజ్యోతి):** మండలంలోని రామకృష్ణాపూర్(టి) వాస్తవ్యులు పెసరు రాజేష్ గౌడ్ కుమార్తె కీర్తన శారీ ఫంక్షన్ కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,హాజరై చిన్నారికి చిరు కానుక అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు,కత్తి సంపత్ గౌడ్,మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్ గౌడ్,సీనియర్ నాయకులు తోట గట్టయ్య,కొయ్యల చిరంజీవి,వంగ నరేష్ యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమండ్ల క్రాంతి గౌడ్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,గొల్లపల్లి సంతోష్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,రమాకాంత్ గౌడ్. అనిల్,వడ్నాల మహేందర్,రాజు, చారి,మల్లికార్జున చారి,తదితరులు పాల్గొన్నారు. 18

# ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**వాజేడు, మార్చి, 12(ప్రజాజ్యోతి):** ప్రజలు ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. ములుగు జిల్లా వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేసి హాజర్ పట్టికను పరిశీలించారు. వైద్యశాలలో సిబ్బంది ఇచ్చే సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యశాలలో కాన్పులు ఎక్కువ కావాలని, క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి నెలసరి మందులు అందజేయాలని అన్నారు. ఎండాకాలంలో వడ దెబ్బకు గురికాకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆశ కార్యకర్తల దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్ అందుబాటులో ఉంచుకోవాలని, వలస కూలీలు వద్దకు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవాలని వైద్యాధికారికి తెలియపరచాలని సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ డిఎం హెచ్ఓ కోరం క్రాంతి కుమార్, వాజేడు, పేరూరు వైద్యాధికారి మధుకర్, రహీల్, యోషిత, తరుణ్, వైద్య సిబ్బంది సిబ్బంది వెంకటరమణ, కోటిరెడ్డి, అనూష, భాగ్యలక్ష్మి, మానస,శిరీష, లకం, ఉన్నారు. 19

## విద్యార్థులే ఉపాధ్యాయుల్లైన వేళ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే మూస్వయం పరిపాలన దినోత్సవం



**రాయపర్తి మార్చి, 12(ప్రజాజ్యోతి):** వరంగల్ – రాయపర్తి మండలంలోని కొండాపురం ప్రభుత్వ పాఠశాలలో బుధ వారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడిగా వీక్షిత, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో పాఠశాల విచ్చేసి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించే తీరు పలువురిని ఆకట్టుకున్నాయి. దీంతో స్వయం పరిపాలన దినోత్సవంతో కొండాపురం గ్రామం, పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరన్న మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. ప్రతిరోజు పాఠాలు వినే విద్యార్థులు ఒకరోజు పాఠాలు బోధించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. విద్యార్థి దశ నుండే పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తదుపరి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సామలు, సురేష్, విజయ్ కుమార్, వెంకన్న, ఉమ తదితరులు పాల్గొన్నారు. 9

## సింగిల్ విండో డైరెక్టర్ ని పరామర్శించిన సూర్య



**మంగపేట మార్చి, 12(ప్రజాజ్యోతి):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి, రమణక్కపేట సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ వరంగల్ లోని లాస్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సూచనల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ దనసరి సూర్య బాలకృష్ణను పరామర్శించి వైద్యులతో మాట్లాడి బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాల్సిందిగా సూచనలు చేశారు. మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ క్రీ నాగేంద్ర బాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు, సింగల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, మాజీ సర్పంచ్ లు కోరం అబ్బయ్య, సున్నం ఆనందం, ఎండీ సలీం ఖాన్, వేణు, రాజు, రామకృష్ణ పాల్గొన్నారు. 2

## గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం



**హసన్ పర్తి, మార్చి, 12(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం నాగారం గ్రామ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు నక్కరవి, మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ అన్వర్, గ్రామ అధ్యక్షులు గౌరు రాజిరెడ్డి, గ్రామ కార్యదర్శి గరిగ ప్రశాంతి, కాంగ్రెస్ నాయకులు బండారి మొగిలి, సంద రాజు సంతోష్, సునీల్, మల్లన్న, వన శ్రీ పాల్గొన్నవారిలో ఉన్నారు.

## గ్రూపు పరీక్షల ఫలితాలలో ఎస్సీవర్గీకరణరిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి

**-గ్రూపు పరీక్షల ఫలితాలలో ఎస్సీవర్గీకరణరిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి**




**నర్సంపేట, మార్చి, 2(ప్రజాజ్యోతి):** నర్సంపేట పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ పాత గ్రౌండ్ లో నిరసన దీక్షలు రెండవ రోజు చేరుకోవడం జరిగింది. దీక్షలకు సభ అధ్యక్షులు దళిత రత్న కళ్ళే పెళ్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు నిర్వహిం చగా ముఖ్య అతిథులుగా డిబిడిపిఎస్ ప్రజా దండోరా జాతీయ అధ్యక్షుడు అందే రవి మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ రెండవ రోజు నిరసన దీక్షల కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడు తూ. గ్రూప్ పరీక్షల ఫలితాలను లలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేయాలి వీటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ విద్యార్థులు శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేస్తుండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రజా ఉద్యమాలుగా 30 సంవత్సరాలుగా పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక ఉద్యమం సమాన పంపిణీ దిశగా జరుగుతు ఆదగా అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు తక్షణమే అమలు చేసి ఇటీవల వెలువడిన గ్రూప్ 1 2 3 ఫలితాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేయాలని నిరాహార దీక్ష నుండి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమాల్లో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు చింతామసిద్ధి మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు. దామెర సుధాకర్ డిపి డిపిఎస్ డివిజన్ నాయకులు. రాజు ఉప్పన్న యాకయ్య సంజీవ కుమార్, సుజాత స్వప్న మంజుల నిర్మల చారి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల పట్ల కపట ప్రేమ చూపెడుతున్న ప్రభుత్వం

**జెరిపోతుల సుధాకర్ మాదిగ (ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి)**



**రఘునాథపల్లి, మార్చి, 12(ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండల కేంద్రంలో ఎంఎస్పీ మండల అధ్యక్షులు సుంచు సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఇట్టి దీక్షలను ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి జెరిపోతుల సుధాకర్ మాదిగ మరియు ఎంఈఎఫ్ మండల నాయకులు బైరపాక శ్రీనివాస్ మాదిగ పూలమాలలు వేసి ప్రారంభించారు. అనంతరం జెరిపోతుల సుధాకర్ మాదిగ మాట్లాడు తూ మాదిగల అభీష్టం మేరకు మర్చిపోకుండా వ్యతిరేకంగా పనిచేసిన ఏ ప్రభుత్వానికైన మాదిగలు రాజకీయంగా గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలపై కపట ప్రేమ చూపెడుతుందని నోరు నవ్వితే నొసలు వెక్కిరించిన విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని.. ఈ ప్రభుత్వం మాదిగలకు చెప్పున్నదొకటి అమలు చేస్తున్నది ఒకటని 2004 లో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రద్దు పరిచిన వెంటనే అమలుపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం. 2024లో అదే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకోవచ్చు అంటే తీర్పు వచ్చి ఆరు నెలలు దాటిన ఎందుకు అమలు చేస్తలేదు మాదిగ మాదిగ ఉపకులాలకు జవాబు చెప్పవలసిన అవసరం ఉంది. ఏదేమైనా భవిష్యత్తులో మాదిగలకు ద్రోహం చేస్తున్న ఈ ప్రభుత్వానికి రాజకీయంగా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మాదిగల మీద ఉందని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి అరూరి దయాకర్ మాదిగ, తూడి తిరుమలేష్ మాదిగ, జెరిపోతుల సతీష్ మాదిగ, మచ్చ అశోక్ మాదిగ, జెరిపోతుల ప్రణయ్ మాదిగ, శాగ రాకేష్ మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు ద్యావర భిక్షపతి, నకీర్త మల్లయ్య, పానుగంటి బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గార్ల టౌన్ అధ్యక్షులుగా పల్లా నర్సయ్య నియామకం



**గార్ల, మార్చి, 12(ప్రజాజ్యోతి):** గార్ల మండల కేంద్రముకు చెందిన పల్లా నర్సయ్యను గార్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా నియమిస్తూ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నియామకపు పత్రాన్ని నర్సయ్య అందించారు. గత శాసన సభ, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం నర్సయ్య చేసిన కృషి తో ఈ పదవి ఎంపిక చేశామని, భవిష్యత్తులో గార్ల పట్టణంలో పార్టీ బలోపేతానికి మరింత ప్రయత్నాలు జరపాలని భరత్ చంద్రారెడ్డి ఆదేశించారు.

పల్లా నర్సయ్య గార్ల పట్టణ అధ్యక్షుడుగా నియమితుడు కావడం పట్ల ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య, గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, గార్ల సొసైటీ డైరెక్టర్ శీలం శెట్టి ప్రవీణ్ కుమార్ లు అభినందించగా పార్టీ నాయకులు ఎండీ మోయిన్ ఖాన్, కత్తుల ప్రశాంత్, పార్టీ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.

## నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**వాజేడు, మార్చి, 12(ప్రజాజ్యోతి):** వాజేడు మండలంలోని ఘనపురం గ్రామంలో సమ్మక్క, సార్లమ్మ జాతర సందర్భంగా నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి 12, 13వ తేదీలలో నిర్వహిస్తున్నారు. వాలీబాల్ టోర్నమెంట్ ను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జజ్జరి దామోదర్ బుధవారం రిబ్బన్ కటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కుర్సం ప్రవీణ్, శాంతకుమారి, పూనెం కృష్ణ బాబు, నిర్వహణ కమిటీ సభ్యులు ఎట్టి పవన్, బొగ్గం బాబు, చేప అర్జున్, ఎట్టి శివ, పీటీ బొత్స నర్సింహా మూర్తి, పాల్గొన్నారు.



# దళితులకు కేటాయించిన భూమి కబ్జా

**కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు వినతిపత్రం**

**ఐనవోలు మార్చి, 12 (ప్రజాజ్యోతి):**
ఐనవోలు మండలంలో పంథిని గ్రామం, శివారులోని 322,323 సర్వే గల భూమి సుమారుగా రెండు ఎకరాల పైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి రక్షించాలని తాసిల్దార్ కు సిపిఐ హనుమకొండ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. సిపిఐ జిల్లా సమితి జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి మాట్లాడుతూ... ఐనవోలు మండలం లోని పంథిని గ్రామం శివారులోని నాలకు సంబంధించిన సుమారుగా 2, ఎకరాల పైబడిన భూమి దళితుల కు ప్రభుత్వం గతంలో కేటాయించా లని. ఇట్టి భూమిని ప్రస్తుతం భూ కబ్జా చేశారని ప్రభుత్వ అధికారులకు ఈ ప్రాంతం సంబంధించిన వారు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ప్పటికీ కబ్జాదారిపై ఎలాంటి చర్యలు తీసుకుపోగా అట్టి భూమిని ప్రభుత్వం



హద్దులు కేటాయించి భూమి కబ్జా దారి నుండి రక్షించాలని సిపిఐ పార్టీ హనుమకొండ జిల్లా సమితి నుండి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ ,ఏ.ఐ.టి.యు.సి, హనుమ కొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి పాల్గొన్నారు.

## ఆర్గనైజర్లపై కేసులు నమోదు చేయాలి

**-జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర కు వినతిపత్రం ఇచ్చిన మొక్కజొన్నరైతులు**
**-నష్టపరిహారం సత్వరమే చెల్లించాలని కలెక్టర్ ని కోరిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహామూర్తి**



**వాజేడు, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
మారుమూల ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రయోగశాలగా మార్చుకొని రైతులతో బాండ్ మొక్క జొన్న సాగు చేపిస్తున్నారని కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర.టిఎస్ వాజేడు మండల కేంద్రంలోని రైతు వేదికలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాజేడు, వెంకటా పురం మండలాల మొక్కజొన్న రైతులు ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో మొక్కజొన్న రైతులు వినతిపత్రం అందజేశారు. సింజెంట, బేయర్, హై టెక్, సీపీ వంటి బాండ్ మొక్కజొన్న పంటలు వేసి తీవ్రంగా నష్టపయామని కలెక్టర్ దివాకర టిఎస్ కు తెలిపారు. అధిక దిగుబడులు వస్తాయని, దిగుబడి రాకపోతే పంట నష్టం కూడా కంపెనీ నుండి ఇస్తామని ఆర్గనైజర్లు గుడపర్తి నర్సింహా మూర్తి, మన్యం సురేష్, నాగరాజు రైతులకు హామీ ఇచ్చారని అన్నారు. ఇప్పుడు ఆర్గనైజర్లు మాట మార్చుతున్నట్టు కలెక్టర్ ముందు రైతులు తమ ఆవేదన వెళ్ళబుచ్చారు. ఎకరానికి లక్షా ఇరవై వేల రూపాయలు పెట్టుబడి అయిందన్నారు. దిగుబడి మాత్రం ఒక టన్ను, ఒకటిన్నర టన్నులు వచ్చునాయని అన్నారు. ఎకరానికి లక్షా యాభై వేల రూపాయలు నష్టపరిహారం నేరుగా రైతుల ఖాతా లోకి వచ్చేలా చూడాలని నర్సింహా మూర్తి కలెక్టర్ ని కోరినారు. ఆర్గనైజర్ల బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి ఏసిబి విచారణకు ఆదేశిస్తే కోట్ల రూపాయల రైతుల సొమ్ము బయట పడుతుందని తెలిపారు. కంపెనీ మేనేజర్లతో రైతులను సమావేశపరచాలని తెలి పారు. రైతులను మోసం చేసిన ఆర్గనైజర్ల పైన పీడీ యాక్ట్ తో పాటు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయి ంచాలని కలెక్టర్ ని ఆయన డిమాండ్ చేశారు. ఆర్గనైజర్ల పైన ఇప్పటివరకు కేసులు పెట్టక పోవడం కారణంగానే విచారణ సజావుగా సాగడం లేదన్నా రు. ఆర్గనైజర్ల ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాల ని, అధిక ధరలకు పురుగు మందులు విక్రయిస్తున్నా రని రైతులు కలెక్టర్ కు వివరించారు. ఆర్గనైజర్లు అప్పులు కట్టాలని తమ పైన వత్తిడి తెస్తూ తమని భయాందోళనకు గురి చేస్తున్నారని రైతులు కలెక్టర్ కు తమ గోడు చెప్పుకున్నారు. రైతుల సమస్యలు విన్న కలెక్టర్ దివాకర టిఎస్ నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా చూస్తానని రైతులకు హా మీ ఇచ్చారు. ప్రతి రూపాయి రైతు ఖాతాకే చేరేలా చేస్తా అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టే వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాయకులు మొడెం నాగరాజు, కుంజ మహేష్, పాయం రాంబా బు, నాగుల ప్రవీణ్, బోదేబోయిన సురేష్, వాజేడు, వెంకటాపురం మొక్కజొన్నరైతులు పాల్గొన్నారు.

## డిజిటల్ చెల్లింపు లపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



**గణపురంమార్చి, 12(ప్రజాజ్యోతి):**
డిజిటల్ చెల్లింపు లపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆర్.బి.ఐ అధికారి వెంకటరమణ అన్నారు చెల్పూర్ పాఠశాలలో డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. అధికారి వెంకటరమణ మాట్లాడుతూ డిజిటల్ పేమె ంట్స్ అవగాహన పెంపొందించు కోవాలని ఫోన్ ఫే, గూగు ల్ ఫే, భీమ్ అఫ్, ఫేటీమ్, మొదలైన సేవలను వివరించారు. తెలియని వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ కు సమాచారం చెప్పోద్దని. అకౌంట్, ఎటిఎం ఓటీపీ సి వి వి నంబర్స్ ఎవరికీ చెప్పద్దని. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ “1930” సమాచారం అందించాలని సూచిం చారు. ఆన్ లైన్ గేమ్స్, లోన్స్ పట్ల జాగ్రత్త వహించాలని బ్యాంకులు పరిష్కారం చూపని సమస్యలుంటే ఆర్.బి.ఐ పరిష్కారం చూపిస్తుందన్నారు. ఈ సదస్సులో ఆర్బిఐ అది కారులు భరత్ కుమార్, టీజీబీ-వరంగల్ రీజినల్ ఆఫీస్ నుండి నోడల్ అధికారి శ్రీనివాస్ ఎస్ ఎల్ సి కౌన్సిలర్. ప్రే మ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ మల్లేష్, బ్యాంకు మిత్ర పూర్ణచం దర్, పాఠశాల ఇంచార్జి జ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

## దైవానుగ్రహం అందరిపై ఉండాలి

**-ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి**
**-కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి**
**-శివాలయం మరిపెడ లో అన్నదానం**

**మరిపెడ,మార్చి, 12(ప్రజాజ్యోతి):**
దైవానుగ్రహం ఎల్లప్పుడు అందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ రెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి సహిత శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వామివారి 16 రోజుల పండుగ సందర్భంగా ఆలయ అర్చకులు బుక్కమఠం నవీన్ ఆధ్వర్యంలో స్వామివారిని అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి నూకల అభినవ్ రెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవా లన్నారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సంవృద్ధిగా కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ముందుగా ఆ లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దుబ్బాక లక్ష్మారెడ్డి,వైస్ చైర్మన్ అలువాల ఉపేందర్,గౌరవ సలహాదారులు మెంచు అశోక్ కుమార్,శివ శంకర్,తల్లాడ రంగయ్య,ధరావత్ వెంకన్న,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు. 35



## సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్



**గార్ల,మార్చి, 12(ప్రజాజ్యోతి):**
గార్ల మండలం బుద్దారం గ్రామపంచాయతీ పరిధిలోని బుద్ధారం తండాలో మంజూరు అయినా సీసీ రోడ్డుకి ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యుడు కోరం కనక య్య ఆదేశాల మేరకు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన గార్ల మండల పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ మరియు వారితో పాటు సిపిఎం పార్టీ నాయకులు కందునూరి శ్రీను, గుడిచుట్టు నవీన్ యాదవ్ టీపీసీసీ సోషల్ మీడియా గార్ల మండల కోఆర్డినేటర్, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టా శ్రీను, కిషన్, మోతీలాల్,సిపిఎం నాయకులు లోకేశ్వరావు, నం ద్యా, లింగస్వామి,వెంకన్న, వీరాస్వామి,నాగరాజు,బోస్,మహేష్, సుమన్,బాల కృ ష్ణ, సురేందర్,హరి,రమేష్, రాంబాబు,శంకర్,రమేష్, రామక్రిష్ణ, పాల్గొన్నారు. 24

## జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి



**టేకుమట్ల మార్చి, 12(ప్రజాజ్యోతి):**
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని. బిఆర్ఎస్ టేకుమట్ల మండల కార్మికశాఖ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. వారువి లేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ఎలాంటి జీతాలు లేకుండా స్వచ్ఛందంగా సేవచేస్తున్నవి లేకరు లకు మం డలంలో ఉన్న ప్రతిమీడియామిత్రులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిం చాలని వారు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో సర్వేనెంబర్ 11 కలికోట శివారు లో ఉన్న భూమిని కొంతమంది విలేకరులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఈ ప్రభుత్వం మిగతా విలేకరులకు భూమి ఇచ్చి పట్టాలు ఇవ్వాలని ప్రజా పాలనలో ఇందిరమ్మ గృహాలు విలేకరులకు ఇచ్చి వాళ్లను ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో జర్నలిజం ఎంతో దోహదం చేస్తుందని నిజాన్ని నిర్భయంగా రాసిప్రజలకుప్రభు త్వాలకు మధ్య వారధిగా మంచి చెడులను అందిస్తూ ప్రజలను మేలుకొలుపుతూ వార్తా కథలను రాస్తూ ఉండేవారు వారికి జీత భత్యాలు కూడా లేవువాళ్ళమనోభ ావాలను దెబ్బతీయకుండా తనకుటు ంబపరిస్థితు లను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పక్కా ఇండ్లను వాళ్లకు కట్టించాలని కోరారు.

## కొత్త బస్సు సర్వీస్ కు ఘన స్వాగతం పలికిన కొండాపూర్ గ్రామ ప్రజలు




**రాయపర్తి, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండలంలోని కొండాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గత కొన్ని సంవత్సరాలు ప్రజలు కోరుతున్న ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని స్థానిక ఎమ్మెల్యే యశస్వి రెడ్డిని నర్సంపేట డిపో మేనేజర్ తో మాట్లాడి కొండాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం గ్రామస్తులు బస్సును ప్రారంభించారు. పాల్గొన్నవారు బొంపెల్లి వెంకట్రావు,తెరల యాకయ్య, ఎనగందుల మురళి,పిన్నింటిసోమేశ్వర రావు,కేశ బోయిన దూడయ్య, పున్నం బ్రహ్మం, ఎర్రబెల్లి వెంకట్రావు, పెద్దగోని సంతోష్,నూనె సుమన్, బొమ్మగాని రవి ,ఎర్రబెల్లి నరేందర్ రావు, ఎండి ఖదీర్ అంగిరేకుల మధుకర్, మహిళలు అందరూ పాల్గొనడం జరిగినదిపాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి కి మరియు మదన్మోహన్ రావు కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న కొండాపూర్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు.

## అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 15% శాతం నిధులు కేటాయించాలి

- ఏబీవీపీ నర్సంపేట నగర కార్యదర్శి రాకేష్



నర్సంపేట,మార్చి, 12(ప్రజాజ్యోతి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేష్ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు విద్యార్థులను, ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దాన్నుకున్నారు. కానీ గెలిచాక ఆరు గ్యారంటీలు పక్కనపెట్టి పనికిమాలిన రాజకీయాలు చేస్తుంది అని మండి పడ్డారు. అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించకపోతే క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తామని అలాగే తరువాత జరిగే పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జయముఖి కళాశాల ప్రెసిడెంట్ ప్రణయ్, సాయి, అభిరామ్, అనదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల వర్గీకరణ తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి



గార్ల,మార్చి, 12(ప్రజాజ్యోతి): ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత తరువాతనే ఉద్యోగ నియామకాలను చేపట్టాలని బుధవారం గార్ల మండల తహసీల్దార్ కార్యాలయం లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గార్ల బయ్యారం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ గంటా శ్రీను మాదిగ మాట్లాడుతూ నిండు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని మరచి గ్రూప్ 1 ఫలితాలను విడుదల చేయడం మాదిగలను మోసం చేయడమే అని మండిపడ్డారు. సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల అనుకూలంగా తీర్పు వచ్చిన తర్వాత నిండు అసెంబ్లీలో వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామకాలు చేపట్టడం మాదిగల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మాదిగల మీద కపట ప్రేమ ఆపి తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్ట భద్రత తెచ్చి మాదిగల పట్ల నిజమైన ప్రేమను చూపాలని మండిపడ్డారు. అన్ని ఉద్యోగాలలో వర్గీకరణ అమలు చేయకుంటే కాంగ్రెస్ పై మాదిగల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. టౌన్ కార్యదర్శి వద్దేపల్లి మహేష్ మాదిగ, ఉపాధ్యక్షులు సిరిపంగి రంజిత్ మాదిగ, కోశాధికారి దుద్దేల పవన్ మాదిగ,అధికార ప్రతినిధి రంపే గిరీవర్మ మాదిగ, ఇల్లుతూరి శ్రీను, దూడపంగు శ్రీనివాసరావు,ఇమ్మడి వెంకన్న,ప్రచార కార్యదర్శి వంగూరి అజయ్ మాదిగ, ఆర్గనైజర్ దేశపాక సాయి మాదిగ, దేశపాక శ్రీకాంత్ మాదిగ, తిప్పరపు నాగరాజు మాదిగ, పల్లెపంగు నాగరాజు మాదిగ,వల్లందాస్ ప్రవీణ్, దేశపాక వీరేందర్ పాల్గొన్నారు.

## కోడూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి హరీష్



రఘునాథపల్లి, మార్చి, 12(ప్రజాజ్యోతి): రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా దాసరి హరీష్ నియామకం అయ్యారు. అలాగే యూత్ ఉపాధ్యక్షుడు బండ సురేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ బండ నాగరాజు, బాష్పాక మణికుమార్, తాళ్లపల్లి దుర్గ ప్రసాద్ తదితరులను ఎన్నుకున్నారు. ఈనెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున యూత్ నాయకులు పెద్దఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను ప్రదర్శించడానికి చక్కని వేదికలు

- వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ఘనంగా వరంగల్ జిల్లాస్థాయి యువ ఉత్సవ్-2025
- జిల్లాస్థాయి సాంస్కృతిక ప్రతిభా పాటవ పోటీలు



వరంగల్ బ్యూరో, మార్చి, 12(ప్రజాజ్యోతి): యువతలో దాగి ఉన్న సృజనాత్మ కతను ప్రదర్శించడానికి యువ ఉత్సవ్ చక్కని వేదికగా ఉపయోగప డుతుందని వాగ్దేవి ప్రిన్సిపాల్ డాక్టర్ ముస్తాక్ అలీ తెలిపారు. వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ బొల్లికుంటలోని నెహ్రూ యువ కేంద్రం, వరంగల్ వారి ఆధ్వర్యంలో యువ ఉత్సవ్ - 2025 జిల్లాస్థాయి యువజనోత్సవ కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రతిభా పాటవ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ముస్తాక్ అలీ నేతృత్వం వహించి మాట్లాడుతూ.. యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడు తాయని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ.. యువ ఉత్సవ్ కార్యక్రమంయువత ప్రతిభకు తార్కాణంగా నిలుస్తున్నదనీ, నృత్యం, కవితారచన, వక్తృత్వ పోటీలు మొదలయిన ప్రతిభా పాటవ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నందుకు వారందరినీ అభినం దిస్తున్నాననీ అన్నారు. కార్యక్రమంలోగౌరవ అతిథులుగా సత్యం కంప్యూటర్ చైర్మన్ గంట రవికుమార్, ఫిలిం సెన్సార్ బోర్డు డైరెక్టర్ ఆకుల నాగేశ్వర్ గారు, స్థానిక మామునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఒరుగంటి రమేష్ గారు, నెహ్రూ యువకేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ గారు, కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించి యువతను చైతన్య పరిచారు. యువజనోత్సవాలలో భాగంగా జిల్లాలోని యువతీ యువకులకు యంగ్ రైటర్స్, యంగ్ ఆర్టిస్ట్, ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, జానపద నృత్యం( గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్ ( గ్రూప్ మరియు వ్యక్తిగత) మొదలైన పోటీలు నిర్వహించి అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతి తోపాటు ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఐ న్యూస్ వరంగల్ బ్యూరో చీఫ్ భూరం ప్రశాంత్ గారు, వాగ్దేవి కళాశాల అధ్యాపక బృందం గద్దె రమేష్ గారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మొహమ్మద్ ఆజం , శ్వేత గారు వాలంటీర్లు ఎర్రగోళ్ల భరత్, సాయి ,శ్రావణి ,శివాజీ, శ్రావణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపక బృందం మరియు వివిధ కళాశాలల విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేశారు.

# అందని సమగ్ర కుటుంబ సర్వే రెమ్యూనరేషన్

- మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన సిబ్బంది



వరంగల్ సిటీ,మార్చి, 12(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత నవంబర్ నెలలో నిర్వహించిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజ ర్లుగా విధులు నిర్వర్తించిన ఉద్యోగ/ఉపాధ్యాయు లకు నాలుగు నెలలు గడిచినా ఇప్పటివరకు రెమ్యూనరే షన్ చెల్లించలేదు. రెమ్యూనరేషన్ చెల్లింపులో జాప్యా నికి నిరసనగా బుధవారం నగరంలోని కాశిబుగ్గలో గల బల్దియా సర్కిల్ కార్యాలయం వద్ద సిబ్బంది నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు యు అశోక్, జిటిఎ జిల్లా అధ్యక్షులు టీ ప్రకాష్ గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ కుల గణన సర్వే విధులు నిర్వహించిన ఎన్యూమరేటర్లు /సూపర్వైజర్లకు ఇతర జిల్లాలలో రెమ్యూనరేషన్ వచ్చినప్పటికీ వరంగల్ జిల్లాలో మాత్రం ఇప్పటివరకు అందించక పోవడం శోచనీ యమని అన్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లనే రెమ్యూనరేషన్ అందడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కులగణన సర్వే రెమ్యూనరేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో బాలవర్దరాజు, కే. ఉమేష్, హరిప్రసాద్, కృష్ణమూర్తి,అశోక్, సిద్దేశ్వర్, జోసెఫ్, శ్రీధర్, శ్రీవాణి, జ్యోతి మరియు సుమారు 50 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు కేటాయించాలి



గణపురం మార్చి, 12(ప్రజాజ్యోతి): విద్యారంగానికి వచ్చే బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని బిజెవై ఎమ్ కళాశాల ల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ డిమాండ్ చేశారు. ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థు లు ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పై ఆధారపడి విద్యను అభ్యసిస్తు న్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్లు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల నుండే యాజమాన్యా లు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నా రని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసం స్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చా యని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నార న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తిస్థాయిలో బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ చరిమల ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## సమీకృత జిల్లా కలెక్టర్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

- త్వరితగతిన నిర్మించాలని ఆదేశించిన కలెక్టర్ దివాకర



ములుగు జిల్లా బ్యూరో మార్చి, 12 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రక్కన నిర్మిస్తున్న సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణం(ఐడిఓసి)పనులను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నిర్మాణ పనులు జరగాలని అన్నారు. త్వరితగతిన కాంపౌండ్ వాల్ నిర్మాణం,ఎలివేషన్, పెయింటింగ్ ,గ్రీనరీ భవన సుందరీకరణ పనులు పూర్తి చేయాలని,పనులు నాణ్యత కలిగి ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు,గుత్తేదారులు,ఉన్నారు.

# రైతులకు మెరుగైన విద్యుత్ సేవ లో పొలం బాట



**భీమదేవరపల్లి మార్చి, 12(ప్రజాజ్యోతి):** .రైతులకు మెరుగైన ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా విద్యుత్ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారుల పొలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం కొత్తకొండ సెక్షన్ లో గల ముత్తారం గ్రామంలో చేపట్టామని హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ సామ్యా నాయక్ తెలిపారు. ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్యూర్ కాకుండా సరిగ్గా ఎర్తింగ్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అలాగే కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నికగా లో వోల్టేజ్ సమస్య ఉండకుండా దోహద పడతాయన్నారు. ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. అలాగే జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సర్కిల్లోని డి ఈ టెక్నికల్ అధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించామని, రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణ కు విస్తృత ప్రచారం కల్పించి చైతన్యం కల్పిస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగా వంగిన పోలును సరి చేయడం లూజు లైన్లను స్ట్రింగ్ చేయడం , లైన్లకు అడ్డు వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించడం జరిగిందన్నారు . ఇట్టి కార్యక్రమంలో భీమదేవరపల్లి ఏడిఈ రాజేశ్వరరావు, ఏ ఈ శిరీష్ కుమార్, సబ్ ఇంజనీర్ సుదర్శన్, లైన్ ఇన్స్పెక్టర్లు సంపత్, దాసు, లైన్మెన్ వెంకటరెడ్డి,అసిస్టెంట్ లైన్మెన్లు రామకృష్ణ, అరవింద్, సంతోష్,దినేష్, రాజకుమార్ ,నవీన్, సాంబయ్య, రాజిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించండి సారూ!

**– గార్లకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు అఖిలపక్షం వినతిపత్రం.**



**గార్ల, మార్చి, 12(ప్రజాజ్యోతి):** మండల కేంద్రమైన గార్ల కు చుట్టుపక్కల గ్రామాలకు మహబూబాబాద్ జిల్లా నుండి ఒక్క బస్సు కూడా సౌకర్యం లేనందున ప్రయాణికుల సౌకర్యార్థం వెంటనే బస్సు సర్వీసెస్ ఏర్పాటు చేయాలని కోరారు. అఖిల పక్షం మండల రాజకీయ నాయకుల తరపున కార్గో సేవలు కార్యక్రమానికి ఆర్టీసీ ఆర్ఎం మేనేజర్ రామా రావు, సంబంధిత అధికారులు విచ్చేసిన సందర్భంగా వినతిపత్రం మార్చి12 బుధవారం నాడు ప్రారంభోత్సవం సందర్భంగా అందజేశారు. వెంటనే రీజినల్ మేనేజర్ రామారావు స్పందించి సంబంధిత డిపో మేనేజర్ తో ఫోన్ ద్వారా విషయాలను తెలియపరచి వెంటనే కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. గార్ల వరకు బస్సు సౌకర్యములు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఆర్టీసీ తరపున రామయ్య, వేలాద్రి,నరేందర్, శివకుమార్ తదితర సంబంధిత అధికారులు, కార్గో సేవల తరపున అప్పిరెడ్డి, నాగబాబు, అఖిలపక్షం గ్రామ పెద్దల తరుపున గుండా వెంకట రెడ్డి,గంగావత్ లక్ష్మణ్ నాయక్ ,లాయర్ విశ్వ,పానుగంటి రాధాకృష్ణ,కందునూరి శ్రీనివాస్, హాతి రామ్ నాయక్, హరి నాయక్, ఈశ్వర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు

**- జడ్. పి, మాజీ చైర్మెన్ మెరుగు సత్యనారాయణ**



**నర్సింహులపేట మార్చి, 12 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఇంద్రాకిలాద్రి పర్వతం పై వెలిసిన పద్మావతి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణబ్రహ్మోత్సవాలలో భాగంగా14-03-2025న జరిగేస్వామి వారికళ్యాణానికి దేవతమూర్తులకు కుటుంబ సమేతంగా మెరుగు విమల,సత్య నారాయణ దంపతులు,మరియు వారికుమారుడు మేరుగు భరత్ పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, గౌని యాదగిరి, రోహిత్, కాస యాకయ్య, జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్ ,అర్చకులు పవనకుమారాచార్యులు, నందనం, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. 45

# వడదెబ్బపై కూలీలకు విద్యార్థులకు అవగాహన కల్పించాలి

- జిల్లాలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలి
- మండల అధికారులు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):** ప్రస్తుత వేసవి కాలంలో పలురకాల కూలీ పనులకు వెళ్తున్న కూలీలకు,ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు వడదెబ్బపై అవగాహన సదస్సులను నిర్వహించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.ములుగు జిల్లాలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జీ,సంపత్ రావులతో కలిసి జిల్లా వైద్య,విద్య,వ్యవసాయశాఖ,మండల ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధిక మొత్తంలో నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఉపాధిహామీ పథకం పనికి వెళ్తున్న కూలీలకు, వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పించడమే కాకుండా వారు పనిచేస్తున్న చోట్ల త్రాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.జిల్లాలో ఎక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవనే ఆరోపణ రావద్దని, అవసరమైన పక్షంలో అదనపు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తెప్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.జిల్లాలోని అన్ని మండలాలలో వివిధ శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని,వడదెబ్బకు గురైన వ్యక్తులకు సకాలంలో వైద్యసేవలు అందించడానికి వైద్యులు సిద్ధంగాఉండాలని ఆదేశించారు. డ్వాక్రా గ్రూపు మహిళలచే వృద్ధులకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. బడి పిల్లలను ఎట్టి పరిస్థితిలో బయటికి పంపవద్దని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడిన పక్షంలో వెంటనే తన దృష్టికి తీసుకురావాలని,వేసవి కాలం ముగిసేవరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.కూలీలు వడదెబ్బకు గురైన పక్షంలో వెంటనే వారిని తరలించడానికి 108 సిబ్బంది అప్రమత్తంగా ఉండి దగ్గర్లోని ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ములుగు జిల్లాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల వివరాలను తనకు అందజేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.కూలీలు ప్రతి రోజు11 గంటలలోపే పనులు ముగించుకోవాలని, వృద్ధులు ఆరుబయట తిరగకుండా సూచించాలని అన్నారు.ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ఓ గోపాల్ రావు,జిల్లా పంచాయితీ అధికారి దేవరాజ్,డీఈఓ పాణిని,డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వర రావు,మండల ప్రత్యేక అధికారులు,ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.



# స్వామివారి కళ్యాణ మహోత్సవానికి తప్పక రావాలి



**దేవరుప్పుల, మార్చి, 12(ప్రజాజ్యోతి):** శ్రీ వాన కొండయ్య లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి లకు కడవెండి గ్రామ ఆలయ కమిటీ సభ్యులు బుధవారం హైద్రాబాద్ లోని తమ నివాసంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 14 తేది శుక్రవారం నాడు హోళీ పండుగ రోజున స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా ఉత్సవాలు ప్రారంభమైతాయని కమిటీ సభ్యులు సూచించారు.కడవెండి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నూరి రాంబాబు ,ఆలయ పూజారి సంపత్ ,దేవాదాయ కమిటీ చైర్మన్ పెద్ది రమేష్ ,సభ్యులు గంగరాబోయిన మల్లయ్య, యాదయ్య ,వెంకన్న, ఎల్లయ్య ,యాదగిరి, కిష్టయ్య,కొమురయ్య, రమేష్,యాకూబ్,పాషా, శ్రీనివాస్ ,భాస్కర్ పాల్గొన్నారు.

# ప్లాట్ లకు ఎల్ఆర్ఎస్ పై 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి



**కొడకండ్ల / జనగామ, మార్చి, 12(ప్రజాజ్యోతి):** ప్లాట్ లకు ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు మార్చి 31 వం-కు ఆన్లైన్లో చెల్లింపు చేసి ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీ పొందాలని ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఇన్చార్జి పంచాయితీ అధికారి ఇందిర అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్, ఉపాధి హామీ పథకం పైన సమీక్ష సమావేశం నిర్వహించిన ఆమె మాట్లాడుతూ ఇంతకుముందు ఎల్ ఆర్ ఎస్ చేసిన అభ్యర్థులు ప్రభుత్వము ఇచ్చిన 25 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి అందరికీ తెలియజేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రతి గ్రామానికి కూలీలు 60 నుంచి 70 రోజులు పనిచేసే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది కూలీలకు పనులు కల్పించాల్సిందిగా ఆదేశించారు. గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చూసుకోవాలని కార్యదర్శులను, మండల పంచాయితీ అధికారి ఇందిర ఆదేశించారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ మహేందర్, ఏపివో నరిగే కుమారస్వామి, టీ.ఏ లు భాస్కర్, యాకయ్య, సుధీర్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ



**దేవరుప్పుల, మార్చి, 12(ప్రజాజ్యోతి):** దేవరుప్పుల గ్రామ మాజీ ఉపసర్పంచ్ తోటకూరి దశరద తల్లి ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం వారి ఇంటికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

## మండలంలో చలివేంద్రం ప్రారంభించిన బీజేపీ నాయకులు



**భీమదేవరపల్లి మార్చి, 12(ప్రజాజ్యోతి):**
ప్రజల దహార్తి తీర్చుటకు బిజెపి నాయకులు మండలంలో పలు గ్రామాలలో చలివేంద్రాలను ప్రారంభించారు. మండల కేంద్ర ంలో రాష్ట్ర బిజెపి నాయకు లు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్ర కేంద్రాన్ని మండల బీజేపీ నాయకులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరుసగా నాల్గవ సంవత్సరం ఏర్పాటు చేసిన చలి వేంద్ర కేంద్రాన్ని బీజేపీ నాయకులు ప్రారంభించారు. బాటసారులు,ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు ఎంత గానో ఉపయోగపడ తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార స్వామి,సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య,ఉసకోయిల కిషన్,సదాన ం దం ఓ,బుర్ర శివసాగర్ ,వీరన్న,అయిత సాయి తేజ,శ్యామ్,కంకల సదానం దం ,బైరి సదానం దం,సతీష్,శ్రీకాంత్,మాడుగుల అజిత్,శివకుమార్,అరుణ్, రాజు ,శ్రీనివాస్ ,రమేష్,అరుణ్, సురుగురి విష్ణు,పోలు దిలీప్,బన్నీ పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల వర్గీకరణ జరిగేంతవరకు ప్రభుత్వ ఉద్యోగాల నియమకం ఆపాలి



**భీమదేవరపల్లి మార్చి, 12(ప్రజాజ్యోతి):**
షెడ్యూల్ కులాల వర్గీకరణ జరిగేంతవరకు ప్రభుత్వ ఉద్యోగాల నియామకం నిలుపుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి.గత మూడు రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మండల లోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1 ,గ్రూప్ 2, గ్రూప్ 3 లతోపాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు భీమదేవరపల్లి మండల అధ్యక్షులు కడారి ప్రభాస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరాహార దీక్షకు మద్దతుగా తెలంగాణ అంబేద్కర్ సంఘ నాయకులు సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్పాలా ప్రకాష్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కడారి ప్రభాస్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ , కండే సుధాకర్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఐలపాక స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు. 53

# రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత సాయి సమావేశం

**-నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి గారికి ఘన స్వాగతం పలకాలి.**
**-ఈ సభ ద్వారా నియోజకవర్గంలో మన కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో చూపించాలి.**
**-16వ తేదీన జరిగే ముఖ్యమంత్రి సభను ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త తమ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు**
**-స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**రఘునాథపల్లి, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండల కేంద్రంలోని కేఎన్ఎన్ ఫంక్షన్ హాల్లో రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మండలంలోని ఆయా గ్రామాల నుండి జన సమీకరణ వివరాలను గ్రామాల వారీగా అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చి వాటి శంకుస్థాపనకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మొదటి సారిగా వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పెద్ద ఎత్తున జన సమీకరణతో ఘన స్వాగతం పలకాలని తెలిపారు. ఈ సభ లో నియోజకవర్గ అభివృద్ధికి సీఎం గారితో మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు తెచ్చుకోవాలని అన్నారు. కావున ప్రతీ ఒక్కరూ సభ జయప్రదం కావడానికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి అధికారం కోల్పోయే సరికి కడుపు మండుతోందని అన్నారు. కేటీఆర్, హరీష్ రావు, కవితలు ప్రభుత్వంపై అక్కసుతో మాట్లాడుత ున్నారని విమర్శించారు.
ఇక కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పేరుకే కేంద్ర మంత్రులని వారు ఢిల్లీ లో కంటే హైదరాబాద్ లోనే ఎక్కువగా ఉంటారని, వీరు తెల్లారి లేస్తే ప్రెస్ మీట్లు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడమే వీరి పని ఏద్దేవా చేశారు. అందుకే వారిని దద్దమ్మలు అంటున్నానని అన్నారు.
బీజేపీ, బిఆర్ఎస్ లు సోషల్ మీడియాలో చేసే విష ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ మారిజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకుడు మాసంపల్లి లింగాజి, మాజీ జెడ్పిటిసి బొల్లం మణికంఠ, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్లు మహమ్మద్ బాష్మియా రమేష్, కుమార్, జిల్లా యువజన అధ్యక్షుడు బోనాసికాంత్ కుమార్,మాజీ ఎంపీటీసీలు, సర్పం చులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 40

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిఎన్జీవోస్ కృషి

**-రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్**



**వరంగల్ సిటీ, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం హైదరాబాద్ టీఎన్జీవో భవన్ నందు జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని పాల్గొని డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తుందని, ఉద్యోగుల పెండింగ్ సమస్యల న్నీ పరిష్కారమైతాయని అలాగే టిఎన్జిఓ సంఘం 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఉద్యోగుల మహాసభను హైదరాబాద్ లో నిర్వహించే ందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రధాన కార్యదర్శి ముజీబ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగులు తమ వంతు బాధ్యతగా పనిచేస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విదంగా పనిచేయాలని, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడడంలో, సమస్యలకు పరిష్కారం చూపడంలో ముందు వరుసలో ఉండే ఏకైక సంఘం మనది అని వారన్నారు. ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షులు రాం కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ ల ద్వారానే పరిష్కారం అవుతాయని, డైరీ ఆవిష్కరణ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజే వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు లావుడియా హేమా నాయక్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గారావు, గద్దల రాజు, వెలిశాల రాజు, ఇంద్రసేనారెడ్డి, సిటీ అధ్యక్షులు శంకేశి రాజేష్, జిల్లా సహాయ కార్యదర్శి రజనీకాంత్, రామకృష్ణ, రఘు, గణేష్, చిరంజీవి, సతీష్, అర్జున్, మెడికల్ ఫోరం అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, జోసఫ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు యాకుబ్ నాయక్, రాజు, అశోక్, కో-ఆపరేటివ్ ఫోరం అధ్యక్షులు మనోహర్, వరంగల్ రూరల్ అధ్యక్షులు ఆనందరావు, సంగెం యూనిట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, వర్ధన్నపేట యూనిట్ అధ్యక్షులు దేవేందర్, నెక్కొండ యూనిట్ అధ్యక్షులు శ్యాంసుందర్, రవీందర్, వంశి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల ను అరెస్టు చేయడం ఖండిస్తున్నాం

**-సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్**



**టేకుమట్ల మార్చి, 12(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రం లో విలేకరుల సమావేశంలో సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్రంలోని వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు గ్రామల అభివృద్ధికై,గ్రామం లోని ప్రజలజీవనప్రమాణాలు పెంచడానికి,సౌకర్యాలు కల్పించడానికి, అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ,పల్లె ప్రకృతి వనాల నిర్మాణం,స్మశాన వాటికల నిర్మాణం, ప్రజల నీటి సౌకర్యంకై పైపుల లీకేజీనిర్వహణ కోసం,కాలిపోయిన మోటార్ల కోసం,నూతన గ్రామపంచాయితీ భావన నిర్మాణం కోసం, చెత్త సేకరణకై ట్రాక్టర్లకు డీజిల్ కొనుగోలు కోసం,అంతేకాకుండా వివిధ రూపాల్లో డబ్బులు వెచ్చించి, అప్పులబాధలోపడిపోయిన సర్పంచులను బైండోవర్ పేరుతో ముందస్తు అరెస్టుల పేరుతో నిర్బంధించి రాజ్యాంగం కల్పించిన హక్కులను పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నది అని వారు మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న దశలో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనిరాష్ట్రవ్యాప్తంగా తాజా మాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో టేకుమట్ల మండలంలోని సర్పంచులను స్థానిక పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేయడం జరిగిందని తాజా మాజీ సర్పంచ్ల పై రాష్ట్రప్రభుత్వం,రేవంత్ రెడ్డి,వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామనిఅన్నారు,రాష్ట్ర ప్రభుత్వం తాజామాజీ సర్పంచుల న్యాయమైనడిమాండ్లను మరియు బకాయి పడ్డబిల్లులనుచెల్లించడంలో పూర్తిఅలసత్వం చూపిస్తున్నది అనిఅన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ తీరు ఎలా ఉందంటే ఎన్నిసార్లు సర్పంచులు నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తే అన్నిసార్లు నిర్బంధిస్తూసర్పంచులను ఆర్థికంగానష్టపోయే విధంగా,అలాగే నష్టపోయినసర్పంచులుఆత్మహత్యచేసుకునే విధంగా వారి చర్య ఉన్నదని,ఇప్పటికైనా గ్రామ ప్రజల కోసం గ్రామాల అభివృద్ధికై చేసిన బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామనిఅన్నారు, బైండోవర్ చేసిన వారిలో మాజీ సర్పంచ్ లు కోలీపాక రాజయ్య,బిల్లకంటి ఉమేందర్రావు,చదువు మధుర మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు,

## ముగిసిన ధ్యానోత్సవం



**ఆత్మకూరు, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ రామ చంద్ర మిషన్, హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమైన ధ్యాన శిక్షణ బుదవారం ముగిసింది. అభ్యాసకులకు ధ్యానం లో మెళకువలను అందించారు. ఈ సందర్బంగా శ్రీ రామ చంద్ర మిషన్ జిల్లా కో ఆర్డినేటర్ శారద మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనం లో ధ్యానం అవసరం అన్నారు. ధ్యానం తో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని నిత్యం ధ్యానం చేయడం అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమం లో శ్రీ రామ చంద్ర మిషన్ మేనేజర్ వెంకటస్వామి, శిబిరం కన్వీనర్ టింగిలికారి సత్యనారాయణ, కరివేద సమ్మిరెడ్డి, పోలు రాజేష్ కుమార్, నాగబండి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి భవిష్యత్తుకై విద్యార్థులు కష్టపడి చదవాలి



**హసన్ పర్తి, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
హసన్‌పర్తి నగరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకి మేకల వంశవేదిక అధ్యక్షుడు యుగేందర్ ఆద్వర్యంలో హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాలలో బాల,బాలికలకి పరీక్షపాడ్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా బీఆర్ఎస్ హసన్‌పర్తి 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ హాజర్కెనారు.ా వారు మాట్లాడుతు విద్యార్థులకి ఉడుతాభక్తిగా నూతన ఉత్సాహాన్ని కలుగచేస్తు 10వతరగతి విద్యార్థులకి మంచి ప్రోత్సాహాన్ని అందించిన మేకలవంశవేదిక సభ్యులని అభినందించారు. విద్యార్థులు మంచి గ్రేడ్ మార్కులు సాదించి పాఠశాలకి తల్లిదండ్రులకి మంచి పేరుసాదించి ఉన్నతమ్కెన విద్యార్థులుగా అందరిమన్ననలు పొంది ఆదర్శంగా నిలువాలని కోరారు. పాఠశాల లకి,విద్యార్థు లకి నా వంతు సహాయసహకారలు అందించే ప్రయత్నం చేస్తామని వారు అన్నారు. ప్రధానోపాద్యాయులు సుమాదేవి,విజయలక్ష్మీ, ఫిజికల్ డ్కెరక్టర్స్ ఉపాధ్యాయులు శీలం పార్ధసారధి, వాసుదేవరావు,బోనగిరి రాములు,ఎన్.ఎస్ ఫౌండేషన్ సభ్యులు గోడిశాల రవిప్రసాద్,ఇమ్మడి రాజేందర్,పుల్ల నరేష్,జన్ను సంతోష్,వేల్పుల సాయి,మేకలవంశవేదిక ప్రదాన కార్యదర్శి హరిశంకర్ ,కోశాదికారి శోభన్,ఉపాధ్యక్షులు రమేష్,కార్యదర్శి సిద్దార్థ,కార్యవర్గ సభ్యులు రాజేందర్ గార్లతో తదితర నగర పురప్రముఖులు పాల్గొన్నారు. 56

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలి



**ఆత్మకూరు, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. ఆత్మకూరు మండల కేంద్రంలో జాతీయ రహదారికి అనుకొని ఏర్పాటు చేయనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు మండల ప్రజలకు కృషి చేయాలని ఆత్మకూరు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. బుదవారం పలు అంశాలపై తీర్మానం చేసి ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు . ఈ సందర్భంగా యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రౌడి లా చేస్తున్నారు కాంగ్రెస్ నాయకులు: పెద్ది





**నర్సంపేట, మార్చి12,ప్రజాజ్యోతి**
నర్సంపేట పట్టణం లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏర్పాటు చేసిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ..నర్సంపేట ప్రాంతంలో జరుగుతున్న సంఘటనలకు, కాంగ్రెస్ ప్రభుత్వ నేతల భూ కబ్జాలకు సహకారం అందిస్తున్న పోలీస్ అధికారులు. సామాన్యుడు కి న్యాయం అందడం లేదు,తప్పుడు కేసులు పెడుతూ భయపెడుతున్నారు పోలీస్ అధికారులు,కొత్తసిపి,డీసీపీ, కలెక్టర్ నర్సంపేట ప్రాంతంలో జరగుతున్న సంఘటనల మీద ఒక రోజు సమీక్ష చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము. భూ కబ్జాలకు రెవెన్యూ,మున్సిపల్, పోలీస్ అధికారులు సహాయం చేయడం తోనే మంగళవారం రోజు జరిగిన రెండు సంఘటనలు వాటికి వారే బాధ్యత వహించాలి. ఆ కబ్జాల భూమిలో రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులు వాటా దారులే అని ఆరోపణ చేశారు. కోర్టు తీర్పును కూడా పరిగణన లోకి తీసుకోకపోవడం అంటే వారి పనితీరుకు నిదర్శనం. 13 మార్చి వరకు స్టేటస్ కో ఉన్న కూడా ఎందుకుపటి ంచించుకోలేదు .వారిపై చర్యలు తీసుకోవాలి,రోడ్డు క్లోజ్ చేస్తే పోలీస్ బారికేడ్ ఎలా పెడతా రు.నేను ఎంఎల్ఏ గా ఉన్నపుడు ప్రభుత్వ భూమిలో ఉన్నవారికి క్రమబ్ధికరిచాలి అని అసెంబ్లీలో మాట్లాడిన. చాలా కాలం నుండి నర్సంపేటలో నివాసం ఉంటున్న పేద ప్రజల భూములపైన లోపాలను ఎత్తి చూపి భూ కబ్జాలకు పాల్పడుతు న్నారు. ఇప్పటికైనా ఎంఎల్ఏ మాధవరెడ్డి ప్రజల పక్షాన నిలబడాలి. వాటా దారులు అయినా ప్రభుత్వ అధికారుల పై చర్యలకు ప్రయత్నాలు చెయ్యండి, అభివృద్ధి పైన దృష్టి పెట్టండి. అన్ని అక్రమ దందాలలో 4 వాటాలు. కాంగ్రెస్, రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీస్ అధికారులు. తప్పుడు కేసులు పెడుతూ కాలం గడుపుతున్నారు. జాగ్రత్త ఉండండి,అభివృద్ధి పై దృష్టి పెట్టండి అని సూచనలు చేస్తున్నాము ప్రజలు కూడా ఆలోచన చెయ్యాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భూధందాలో అధికార కాంగ్రెస్ పార్టీ, రెవిన్యూ ,మున్సిపాలిటీ అధికారులు సిండికేట్ గా మారారు. గిరిజన బిడ్డలను బాధలకు గురిచేస్తున్న పోలీసు అధికారులు జాగ్రత్త, సర్వే నెంబర్ 111 ,702 అసెన్డ్ బూములు నర్సంపేట పట్టణంలో 60 శాతం ఉన్నాయి. 702 భూమిలో 15 రోడ్లు వున్నాయి పోలీసు అధికారులు

### ప్రజా సమస్యపై దృష్టి పెట్టిండి ఎమ్మెల్యే మాధవ రెడ్డి

భారీ గేట్లు పెడుతున్నారు నర్సంపేట లో భూ వివాదాల్లో పోలీసు,రెవిన్యూ, శాఖలకు వాటాలు వున్నాయి. ఆ ల్యాండ్ మీద మొన్ననే ఫైనల్ లే అవుట్ ఇచ్చారు కలెక్టర్,ఇదే నర్సంపేట లో 702 ల్యాండ్ చుట్టూ 15 రోడ్లు ఉన్నాయ్ అవన్నీ తవ్వుతార, 15 రోడ్లన్నీ బంద్ పెట్టి బారికేడ్లను పెడుతరానర్సంపేట లో ఏం జరుగుతుంది తెలుస్తుందా మీకు తెలువడం లేదా మాధవ రెడ్డి,పర్మిషన్ ఇస్తారు , బ్లాక్ మెయిల్ చేస్తారా. నర్సంపేట లో మీవాళ్లే దందా లు చేస్తుంటే ప్రజలు ఇంకా ఎవ్వరికీ చెప్పుకోవాలిపోలీసుల వైఫల్యం. పోలీసుల వాటాలు మున్సిపల్ రెవెన్యూ వాటాలు ఉన్నాయి. రాజకీయ కక్ష లకు చాలా మార్గాలు ఉన్నాయ్..మా సోసైటీ చైర్మన్లు వారికి నచ్చలేదు అని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. ప్రజా సమస్య పై దృష్టి పెట్టిండి మాధవ రెడ్డి, ఎక్కడి అభివృద్ధి అక్కడే ఆగిపోయింది. భూ కబ్జా లా మీద అరాచకాల మీదఉన్న ఇంట్రెస్ట్ ప్రజల మీద ప్రజా సమస్య లమీద ,అభివృద్ధి మీదా లేదు 702 రెవెన్యూ వారే తొవ్వారు రోడ్డు అని పిటషన్ ఇచ్చారు. అలా వారు చేస్తే చూపెట్టాండి. నర్సంపేట లో కబ్జాలు శృతి మించాయి రౌడిల సంస్కృతి వచ్చింది. అనుభవం తోనే సూచనలు చేస్తున్నాం అధికారులు జాగ్రత్తగా ఉండండి. నిన్న లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వచ్చింది .దమ్ము ఉన్న వాడు కొట్టుకోవాలని చూసింది. పాత నర్సంపేట నీ పునరావృతం చేస్తున్నారు మీ కాంగ్రెస్ వార,నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంస్ చైర్మన్,ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, ఖానాపూర్ మాజీ ఎంపీపీ, మాజి మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్స్, క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పై ఇచ్చిన మాట తప్పిన ముఖ్యమంత్రి

*-హసన్ పర్తిలో రిలే నిరాహార దీక్షలు*

**హసన్ పర్తి, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
ఎం ఎస్ పి. సీనియర్ నాయకులు ఆరేపల్లి పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హసన్ పర్తి రెవెన్యూ ఆఫీసు ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నవి. ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆరేపల్లి పవన్ మాదిగ మాట్లాడుతూ ఆగస్టు 4న నిండు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ ల వర్గీకరణను స్వాగతించి వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దేశంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ చేసే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే అని గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు కు ప్రత్యేక ఆర్డినెరసి చట్టాన్ని తెచ్చి మాదిగలకు మరియు ఉప కులాలకు న్యాయం చేస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి. మాలల ఒత్తిడికి తలొగ్గి అత్యంత ప్రాధాన్యం కలిగిన గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 తో పాటు అనేక ఉద్యోగాలలో మాలలకు దోచి పెట్టే విధంగా రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతుంది. తన ఇచ్చిన మాటను నిలుపుకో వాలని. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో గాంధేయ మార్గంలో మాదిగ విద్యార్థులు నిరాహార దీక్షలు. చేస్తుంటే అక్రమంగా అరెస్టులు చేసి కేసులు పెట్టి నియంత పాలన కొనసాగిస్తున్నాడు రాబోవు స్థానికల సంస్థల ఎన్నికలు మున్సిపాలిటీ గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు మరియు ఉప కులాలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాల్లోనే శాస్త్రీయంగా జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చట్టం చేసి ప్రకటించిన ఉద్యోగ నియమా కాలను భర్తీ చేయాలని అన్నారు. ఈ దీక్షలను సందర్శించి సంఘీభావం తెలిపిన ఎంఎస్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న



మున్నూరు కాపు,ఎమ్మార్పీఎస్ ఉమ్మడివరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు. కొయ్యడ మల్లేష్ మాదిగ సంఘీభావం ప్రకటించారు. దీక్షలో రాజారపు బిక్షపతి, మాదిగ ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు. నమిండ్ల సూర్యం, మాదిగ జిల్లా నాయకులు సందెల యాదగిరి, మాదిగ ఎం ఎస్ పి మండల కన్వీనర్ తాళ్ల సంపత్ మాదిగ,ఎంఎస్పి జిల్లా నాయకులు వెల్తూరి మహేష్ మాదిగ,నదునూరి గోపి మాదిగ,నమిండ్ల ప్రసాద్ మాదిగ,మేకల మహేందర్ మాదిగ, రామంచ సంపత్,వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నికైన పొన్నగంటి అశోక్ రావు



**ఎల్కతుర్తి మార్చి, 12(ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల సమావేశానికి తండ మొండయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఊట్కూరి రాములు రైతు సంఘం అనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేసే అంతవరకు పోరాటం ఆగదని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా రెండు లక్షలకు పైగా రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ చేసి రైతన్న ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినాడు అదేవిధంగా ధరణి పోర్టల్ వలన రైతులు ఇబ్బందులు పడ్డారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ఇప్పటికీ ఆ సమస్యను పరిష్కరించలేదని వెంటనే అర్హులైన వారికి పాస్ పుస్తకాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినాడు సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అన్నారు అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షుడు పొన్నగంటి అశోకరావు ప్రధాన కార్యదర్శి గొట్టేముక్కుల మనోహర్రావు కోశాధికారి కుక్కల చంద్రమౌళి కార్యవర్గ సభ్యులుగా కర్రే రాజు మల్లయ్య పానుగంటి రాజిరెడ్డి తోపాటు పదిమందిని ఎన్నుకున్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన బిజెపి నాయకులు





**ఎల్కతుర్తి మార్చి, 12(ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో స్పెషల్ గ్రాండ్స్ నిధుల నుండి కొత్త సీసీ రోడ్డు నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి ఈ పనులను ప్రారంభించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ ప్రజల కష్టం వారి అవసరాలు తీర్చడానికి ఎల్లవేళలా ముందు వుంటుంది అని మరొకసారి ఈ స్పెషల్ గ్రాండ్స్ నిదర్శనం అని మండల అధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు. సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముస్కె వెంకటేష్ యాదవ్, చిదురాల వెంకటేష్, ప్రణయ్,అజయ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఇనుప రాతి గుట్ట భూములపై అధికారులతో సమీక్ష

**-జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య,**



**హన్మకొండ జిల్లా ప్రతినిధి ,మార్చి, 12(ప్రజాజ్యోతి):**
ఇనుప రాతి గుట్ట భూములపై సంబంధిత శాఖ అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ధర్మసాగర్ మండలంలోని ముప్పారం, దేవునూరు గ్రామాల్లో విస్తరించి ఉన్న ఇనుప రాతి గుట్ట పరిధిలో ఫారెస్ట్ అధికారులు గుర్తిం చిన వ్యవసాయ పట్టా భూముల సర్వే సంబంధిత రైతుల గుర్తింపు వివరాల ను సంబంధిత శాఖ అధికారులతో అడిగి తెలుసుకుని రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఉండి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ లో లేని వారి భూములను అటవీశాఖ తమ ఆధీనంలోకి తీసుకోగా వాటిని తిరిగి గుర్తించి ఆ పట్టా భూములను రైతులకు స్వాధీన పరచా లని అన్నారు .రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతు లకు చెందిన 45 ఎకరాల వ్యవసాయ భూమిని వారి ఆధీనంలోనే ఉండేవి ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెం కట్ రెడ్డి ,ఆర్డిఓ రాథోడ్ రమేష్, ల్యాండ్ సర్వే విభాగం ఏడి శ్రీనివాసు లు, కూడా పిఓ అజిత్ రెడ్డి ,ధర్మసాగర్ వేలేరు మండలాల తహసిల్దార్లు గుత్తికొండ సదానందం, కోమి ,అటవీశాఖ అధికారులతో పాటు సర్వే ఇతర అధికారులు,పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించి అమలు చేయాలి

**-ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ**



**రాయపర్తి, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చెప్పిన ప్రకారం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, వెంటనే అమలుకు చర్యలు చేపట్టాలని, మాదిగల ఇచ్చిన మాట నిలుపుకోవాలని ఎస్సీ వర్గికరణ అమలు చేసేంతవరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను నిలిపివేయాలని, త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని ఎమ్మార్పీ.ఎస్ ఎం.ఎస్పి రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ తెలిపారు. బుధవారం ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు అధ్యక్షతన దీక్షసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు వెంటనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. దీక్షలో పాల్గొన్నవారు కందికట్ల శ్రీనివాస్ మాదిగ ,గాదే సురేష్ మాదిగ, తాటికాయల మహేష్ మాదిగ, అయిత చరణ్ మాదిగ, గాదె యాకయ్య మాదిగ, అయితే సందీప్ మాదిగ, ఎలుకట్టే అజయ్ మాదిగ, పాల్గొన్నారు. ఈ దీక్షకు మద్దతుగా మల్లెల నరసింహామూర్తి నూనె అనిల్ సంఘీభావం తెలిపారు. 3

# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**నర్శింహులపేట మార్చి, 2(ప్రజాజ్యోతి):**
ప్రగతి సేవాసమితి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయం అని నర్సింహులపేట మండల తహశీల్దార్ పి నాగరాజు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్షింహులపేట మండల కేంద్రం లోని స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు . ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్షింహుల పేట మండల తహశీల్దార్ పి నాగరాజు అతిథులుగా ఎంపీడీఓ యాకయ్య ఎస్సై మాలోత్ సురేష్,ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ మాజీ జడ్పీ చైర్మన్ మెరుగు సత్యనారాయణ పల్లె దవాఖాన ఆఫీసర్ అన్వేష్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈసందర్భగా వారు మాట్లాడుతు ప్రగతి సేవాసమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత ముప్పై ఏండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక ఆర్థిక అక్షరాస్యత కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రగతి సేవాసమితి ఆర్థిక అక్షరాస్యత తోపాటు విద్య, వైద్యం వృత్తి నైపుణ్య శిక్షణతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలో 92 మందికి పరీక్షలు చేయగా 42 మంది ని శంకర కంటి ఆసుపత్రి హైద్రాబాద్ కు ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు.



ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి ఫైనాన్స్ మేనేజర్ రాజ్ కుమార్, క్యాంప్ నిర్వహణ మరియు తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న,మహబూబాబాద్ క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు నర్షింహులపేట మండల కో ఆర్డినేటర్ దుడ్డేల సుష్మిత మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినకసువార్త చిన్నగూడూరు మండల కో ఆర్డినేటర్ బర్పటి రాధ ప్రగతి సొసైటీ మాజీ అధ్యక్షురాలు పుప్పాల ఉమాదేవి ఐకెపి సిబ్బంది సత్యనారాయణ మల్సూర్ సమ్మయ్య నర్సయ్య, భీముడు,ఏఎన్ఎం కృష్ణవేణి ఆశ వర్కర్ లు వెంకటలక్ష్మి జ్యోతి సరస్వతి ప్రగతి సేవా సమితి విలేజ్ కో ఆర్డినేటర్ లు కృష్ణమూర్తి తుల్సా నాయక్ సతీష్ సంధ్య మంజుల శిరీష శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 44

# రైతులు ఆందోళన చెందవద్దు,వారి పంటలకు రక్షణగా ఉంటాం

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,**



**శాయంపేట మార్చి, 12(ప్రజాజ్యోతి):**
రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని వారి పంటలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్షణగా ఉంటామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. రాజకీయ లబ్ధి కోసం మాజీ ఎమ్మెల్యే చలివాగులో పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని ధర్నా నిర్వహించిన నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి, ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి పంటలకు కాంగ్రెస్ మండల నాయకులు రక్షణగా ఉంటారని భరోసా ఇచ్చారు. భూగర్భ జలాలు అడుగంటిన తరుణంలో చలివాగులో వీటి లెవెల్స్ తగ్గడం జరిగిందని, అందుకు రైతులకు ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాలతో అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి నీటి లిఫ్టింగ్ నిలిపివేయించడం జరిగిందని గుర్తు చేశారు. చలివాగు కాలువల మరమ్మత్తులు జరుగుతున్న తరుణంలో క్రాప్ హాలిడే ప్రకటించినప్పటికీ రైతుల విజ్ఞప్తి మేరకు జాలు కలువ ద్వారా నీటిని విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకున్నామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉండగా చలివాగు ను అడ్డుపెట్టుకొని చాపల వ్యాపారం చేశారని, కట్ట ఎత్తుగా పోయిస్తానని హామీ ఇచ్చి గెలిచాక విస్మరించారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా చలివాగులో నీటి లెవెల్స్ తగ్గిపోయినప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు ధర్నా చేస్తే అక్రమ కేసులు నమోదు చేయించిన హీన చరిత్ర వారిదని మండిపడ్డారు. నాయకులు చిందం రవి, వలి హైదర్, దుబాసి కృష్ణమూర్తి, వైద్యుల వెంకటరాజు రెడ్డి, ఆదిరెడ్డి, లడే రాజ్ కుమార్, ఐలయ్య, కట్టయ్య, మార్కండేయ, డిటి రెడ్డి, బాసవి రవి, సదయ్య, జక్కుల నరేష్, రాజు, జగన్, రాజయ్య, రజనీకాంత్ పాల్గొన్నారు.

# వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి సాంబశివరావు**



**వరంగల్ సిటీ, మార్చి, 12(ప్రజాజ్యోతి):**
వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సమయపాలన పాటించాలని వరంగల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. బుధవారం వరంగల్ ఆరోగ్య ఉప కేంద్రం ధర్మారం మరియు ఆరోగ్య ఉప కేంద్రం మహేశ్వరం అంగన్వాడి సెంటర్ లలో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. వైద్యాధికారులు మరియు సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. అంగన్వాడి సెంటర్లో పిల్లల ఆరోగ్య స్థితిని పరిశీలించి అంగన్వాడి సిబ్బందికి తగిన సూచనలు చేయడం జరిగినది సఖి సెంటర్ నుంచి వచ్చేసిన సిబ్బంది ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడం సఖి సెంట్రల్ సేవల గురించి తెలియజేయడం జరిగినది అనంతరం సఖీ సెంటర్ చేస్తున్న సేవల క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగినది. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డి ఐ ఓ డాక్టర్ ప్రకాష్, డెమో అనిల్ కుమార్, ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు. 50

# మాదిగలకు ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**శాయంపేట మార్చి, 12(ప్రజాజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ చట్టం చేయకుండా ఉద్యోగాలు నియమిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మాజీ సర్పంచ్ రేణిగుంట్ల సదయ్య, మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ మాదిగ మంగళవారం మండల కేంద్రంలో దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో నిండు శాసనసభ సాక్షిగా మాట్లాడుతూ ఇంతకు ముందు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా ఆర్డినెన్సు తీసుకువచ్చి అయిన వర్గీకరణ అమలు చేస్తానని మాదిగలకు హామీ ఇచ్చి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 మరియు తదితర పోటీ పరీక్షల ఫలితాలను విడుదల చేస్తూ మాదిగ మరియు ఉప కులాల విద్యార్థి నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వైఖరిని నమ్మకద్రోహన్ని నిరసిస్తూ తక్షణమే పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ప్రారంభించామన్నారు. అసమర్థ పాలకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి మాదిగల నోటికాడి కూడును మాలల ఒత్తిడికి తలకి దోచిపెడుతూ మాదిలకు తీరని ద్రోహం చేస్తున్నాడు ఉన్నారు. ఇలాంటి నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పుట్టగతులు లేకుండా చేయడమే మాదిగల పంతంగా మారబోతుంది అన్నారు. ఇకనైనానా ముఖ్యమంత్రి మేలుకొని సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం ప్రతి ఉద్యోగంలో మాదిగలకు వర్గీకరణ కోరుకునే దళితులకు న్యాయం చేసే విధంగా ముందుకు రాకపోతే కాంగ్రెస్ పార్టీ మీద మాదిగల యుద్ధం మొదలవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరకిల్ల దేవయ్య, దైనంపల్లి సదానందం, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మారెపల్లి మోహన్, కొమ్ముల పరమేష్ గజ్జి సదయ్య గాదే రాజేందర్,కొమ్ముల నాని పెంబర్తి సాంబయ్య పోతుగంటి సాంబరాజు కొమ్ముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

